SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

సాధన దాసన్
మెరిసే దంతములకు
మరియు ఆరోగ్యవంతమైన చిగుళ్ళకు
సాధన ఔషధాలయ, కలకత్తా

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 138

1893 నుండి ప్రసిద్ధి గాంచినది.
పండిత్ డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు - బలమునకు

విజయవాడ, సోమవారం 18 - 8 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

స్వల్ప మెజారిటీతో శ్రీ సంజీవరెడ్డి విజయ సూచన: ఢిల్లీవర్గాల అంచనా

మైసూర్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ మధ్యప్రదేశ్, యు.పి.లలో హెచ్చు ఓట్లు

ఆంధ్రలో 100 ఓట్లు చీలిపోయిన సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) న్యూఢిల్లీ, ఆగస్టు 17

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వల్పమైన మెజారిటీతో ఎన్నిక కాగలరని కాంగ్రెసేతర అభిజ్ఞ వర్గాలు అంచనా వేస్తున్నవి

శ్రీ సంజీవరెడ్డి తొలి వోట్ల లెక్కింపులోనే కొద్ది మెజారిటీతో నెగ్గవచ్చునని, లేదా రెండవ వోట్ల లెక్కింపులో 30 నుంచి 40 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందవచ్చునని సిండికేట్ వర్గాలవారు అంచనా వేస్తున్నారు.

పార్లమెంటు సభ్యుల వోటింగుకు సంబంధించినంతవరకు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ గిరి వర్గాలకు చెరిసగం వోట్లు వచ్చాయని కొందరు భావించగా శ్రీ గిరికి కాంగ్రెస్‌సభ్యులలో 231 వోట్లు వరకు వచ్చాయని కొందరు అంచనా వేస్తున్నారు.

శాసనసభల వోట్లలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు, రాజస్థాన్‌లలో సూటికి 70 మొదలు 90 వరకు శ్రీ సంజీవరెడ్డికి వచ్చినట్లు దెబుతున్నారు. అస్సాం, ఒరిస్సాలలో మెజారిటీ వోట్లు, బీహార్‌లో చెరిసగం వోట్లు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఆంధ్రలో నుమారు కాంగ్రెస్‌నుంచి నూరు వోట్లవరకు చీలిపోయినవని కొందరుఅంటే, అరవై మించిచీలి లేదనికొందరుచెబుతున్నారు. పశ్చిమబెంగాల్‌లో తక్కువ వోట్లు వచ్చాయి. కాశ్మీర్‌లో శ్రీ సంజీవరెడ్డికి వచ్చిన వోట్లు నామమాత్రమే నట.

అందువల్లనే మొత్తం మీద శ్రీ సంజీవరెడ్డి స్వల్ప మెజారిటీతో విజయావకాశాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ వర్గాలవారు భావిస్తున్నారు.

గాంధి శతజయంత్యుత్సవ సంవత్సరంలో— అందులోనూ స్వాతంత్ర్య దినోత్సవ సమయంలో—వండిట్‌నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి భారతజాతీయకాంగ్రెస్‌లో చీలికలు తెచ్చారు. ఇది ఆమెకు వారసత్వంగా ఉంది. 1922లో అమితాత మోతీలాల్ నెహ్రూబాద్ కాంగ్రెసులో చీలికలు తెచ్చారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి మాదిరిగా శ్రీ మోతీలాల్‌కు తన వైపు వ్రజలను తిప్పుకొనే తత్వం లేదు. దీనికి తోడు శ్రీమతి ఇందిరాగాంధిని సక్రమపద్ధతిలో నడిపించడానికి మహాత్మాగాంధి వంటి నాయకుడు కూడా నేడు లేదు.

శ్రీ గిరి మంచిమెజారిటీతో నెగ్గగలరని ఇందిరాగాంధి అనుయాయులు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు. పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులలో సుమారు 120 మందికి పైగా శ్రీ గిరికి వోటు వేశారని వీరు భావిస్తున్నారు.

పశ్చిమదిశ బట్టి పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులలో కాంగ్రెస్ అధ్యక్షుని వైపే మెజారిటీ సభ్యులు ఉన్నారు. కాశ్మీర్ బాటోటంగా ఇందిరాగాంధిని సమర్థించింది. కేరళ,గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు పూర్తిగా కాంగ్రెస్ అధ్యక్షుని వెనుక ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో చీలికలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ నుద్దతును గురించి శ్రీమతి ఇందిరాగాంధికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ వోటు చీలిపోయాయి. మధ్యప్రదేశ్ వోట్లల్లో కూడా చీలికలు ఉన్నాయి. రాజమాతవర్గం శ్రీ రెడ్డికి వోటు చేసేందుకు

శ్రీమతి గాంధి కుటుంబ మిత్రుడయిన హిమాచలప్రదేశ్ ముఖ్యమంత్రి (పార్మార్

(మిగతా 2 వ పేజీలో)

నాగభూమి మినహా అన్ని రాష్ట్రాలనుంచి బాలట్ పెట్టెలు రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : నాగభూమి మినహా మిగతా అన్ని రాష్ట్రాల రాజధానుల నుంచి రాష్ట్రపతి ఎన్నిక బాలట్ పెట్టెలు నేటిరాత్రి ఇక్కడకు చేరినవి.

నాగభూమినుంచి బాలట్ పెట్టె బహుశా రేపు ఇక్కడకు చేరవచ్చు. ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, జమ్ము, కాశ్మీర్, ఒరిస్సా, అస్సాం మధ్యప్రదేశ్‌నుంచి బ్యాలెట్‌పెట్టెలు విమానంలో నేటిరాత్రి ఇక్కడకు చేరినవి. వాతావరణం గిరా దేనందున జమ్ము, కాశ్మీర్ బ్యాలెట్ పెట్టెలు రావడం ఆలస్యమయింది రాత్రి 9 గంటలకు అవి చేరింది.

నిన్న రాత్రి ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి బ్యాలెట్ పెట్టెలు వచ్చాయి నేడు పగటిపూట హర్యానా, పశ్చిమబెంగాల్ త్రిపురలనుంచి, పంజాబ్, గుజరాత్ నుంచి పెట్టెలు ఇక్కడకు చేరాయి

కోధారి సంఘం సిఫారసులు

ఈనెలాఖరులోగా

అమలు ముఖ్యమంత్రిహామీ

(ఆంధ్రప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 17 : ఉపాధ్యాయులకు సంబంధించి కోధారి సంఘం చేసిన సిఫారసులు ఈ నెలాఖరు నాటికి అమలులోకి రాగలవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు హామీ ఇచ్చారు.

కాళోజీ మండలి సభ్యులు శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, డి సుబ్రహ్మణ్యం, ఎం. గిరిధరరావు, జె వెంకటరెడ్డి, ఎస్.టి.పి.వి. కూర్మాచారియు, కర్నూలు జిల్లా ఉపాధ్యాయుల గిల్డ్ అధ్యక్షులు శ్రీ వి. ప్రభాకరరావు, కార్యదర్శి శ్రీ కె.ఎల్.ఎస్. నరసింహారావు విజయవాడ జిల్లా ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎ వెంకటేశ్వరరావు, నందిగామ సమితి జాతీయ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ వి జె కొటయ్య, మొవ్వ సమితి జాతీయ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం కోటేశ్వరరావులు నేడు ముఖ్యమంత్రి కుంటుకుని సోధారి సంఘం సిఫారసు చే వేయాలని అమలు చేయాలని కోరినప్పుడు ఈ రాత్రి పై విధంగా హామీ ఇచ్చారు

రాష్ట్రపతి ఎన్నిక : జ్యోతిష్కుల అంచనా

బెంగుళూరు, ఆగస్టు 17 : తమ లెక్కల ప్రకారం రాష్ట్రపతి ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వి. వి. గిరికన్నా కాంగ్రెసు అభ్యర్థి శ్రీసంజీవరెడ్డికి హెచ్చు విజయావకాశాలు ఉన్నాయని ప్రముఖ జ్యోతిశ్శాస్త్రవేత్త శ్రీ బి. ఎ రామన్ తమ జ్యోతిశ్శాస్త్ర పత్రిక సెప్టెంబర్ సంచికలో వ్రాశారు.

కొత్త రాష్ట్రపతిగా ఎవరు నెగ్గగలరని కొందరు తమను ప్రశ్నించారని శ్రీ రామన్ చెప్పారు.

ఈ ప్రశ్న వేసిన సమయాన్నిబట్టి తాము మరింపు చేశారనీ,దానినిబట్టి శ్రీసంజీవరెడ్డికే అనుకూలత కనిపిస్తున్నదనీ ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి. వి. గిరి నెగ్గగలరని ఒక ప్రముఖ జ్యోతిశ్శాస్త్రవేత్త తమకు లేఖ వ్రాశారని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ సభాపతి శ్రీ బిజయ్‌కుమార్‌బెనర్జీ నిన్న కలకత్తాలో తెలిపారు.

ఈ శాస్త్రవేత్త తన అంచనాపై ఎంతో విశ్వాసంతో ఉన్నారంటూ, ఫలితం కోసం మాదకుండా శ్రీ గిరికి తన అభినందనలు తెలియజేయవలసిందని కోరారని కూడా శ్రీ బెనర్జీ చెప్పారు.

జాతకం ప్రకారం శ్రీ గిరి మంచి మెజారిటీతో గెలవగలరని అహ్మదాబాద్‌లోని జ్యోతిశ్శాస్త్రవేత్త శ్రీ బాబుభాయ్ బ్రహ్మభట్ జోస్యం చెప్పారు.

'ముహూర్తం' కోసం ఆగిన ఓటరు

అహ్మదాబాద్ ఆగస్టు 17: రాష్ట్రపతి ఎన్నికలో వోటు చేయడానికి ఒక ఇండిపెండెంట్ సభ్యుడు "ముహూర్తం" కోసం ఆగాడు. ఆయన తన్న లెక్కిన కోటర్లంతా రెండు గంటలకు ముందే వోటు చేశారు. ఆయనను వోటు చేయవలసిందని, దానిలో అసెంబ్లీ సభ్యుల వోటింగు పూర్తి కాగలదని కొందరు సభ్యులు, పత్రికల వారు కోరారు. కాని మూడు గంటలు దాటిన తర్వాతనే మంచిదనీ, అంత వరకు వోటు చేయనని ఆయన బదులు చెప్పాడు.

ఆయన తనవోటును 3 గంటల 5నిమిషాలకు వేశారు.

ఇందిరాగాంధిపై క్రమశిక్షణ చర్య

కాంగ్రెస్ కార్యవర్గానికి విజ్ఞప్తి చేస్తూ

గుజరాత్ పి. సి. సి. ఏకగ్రీవ తీర్మానం

అహ్మదాబాద్ ఆగస్టు 17

రాష్ట్రపతి ఎన్నికలో అభ్యంతరకరంగానూ, బాధ్యతారహితంగాను వ్యవహరించి కాంగ్రెసుపార్టీ క్రమశిక్షణను అతిక్రమించినందుకు కాంగ్రెస్ కార్యవర్గం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై వెంటనే చర్య తీసుకోవాలనీ గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య అత్యవసర సమావేశం నేడు జరిగింది.

తీర్మానాన్ని అతి జాగ్రత్తగా తయారు చేశారు. తీర్మానంలో ప్రధాని పేరు స్పష్టముగా లేక కాని, ఉద్దేశ్యం మాత్రం సుస్పష్టంగా తెలుస్తూనే ఉంది.

పార్టీ అధ్యక్షుని ఆదేశాలను తిరస్కరించి పార్టీలో చేర్పాటు వర్గాన్ని స్పష్టంచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ తీర్మానం కోరుతున్నది.

సమావేశం మొదట్లో ప్రతిపాదించిన ఒక తీర్మానంలో పార్టీలో చీలికలకు ప్రధాని ఆమె అనుచరులే కారణమని స్పష్టంగా పేర్కొన్నారు.

కాంగ్రెసు పార్టీనుండి శ్రీమతి గాంధినిబహిష్కరించాలని కోరుతున్న ఒక తీర్మానాన్ని ఎ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ పురుషోత్తమదాస్ పటేల్ ప్రతిపాదించారు. అయితే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నజభాయిషా తదితరులు ప్రసంగిస్తూ, పార్టీ చేర్పాటుదారులను ప్రోత్సహించిన వారిపై చర్య తీసుకోవాలని కోరితే చాలనీ, వలాని చర్య అని సూచించ నవసరం లేదనీ అన్న మీదట, ఆ తీర్మానాన్ని ప్రతిపాదకుడు ఉపసంహరించుకున్నారు.

సమావేశంలో జరిగిన చర్చను ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ ముగింపజేస్తూ పార్టీ ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జేయాలంటే పార్టీ పటిష్టంగా ఉండాలని, పార్టీని పటిష్టం చేయాలంటే క్రమశిక్షణ చర్య అవసరమనీ అన్నారు.

(క్రమశిక్షణ చర్య తగదని ఒకే ఒక సభ్యుడు శ్రీ చిల్‌దాస్‌మెహతా ప్రసంగించారు. పార్టీ సమైక్యత దృష్టా ఏదో ఒక వర్గంపై చర్య తీసుకోవాలని అనటం తగదనీ ఆయన అన్నారు. ఈ వివాదంలో అనేకమంది కాంగ్రెసువాదులుఉన్నారు కాబట్టి క్రమశిక్షణ చర్య తీసుకుంటే పార్టీ చీలిపోతుందని ఆయన హెచ్చరించారు. అయితే ఆయన తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేయలేదు.

కాంగ్రెసుపార్టీలో ఇటీవలి సంక్షోభం వలన శ్రీ క్రింది ఆరు అంశాలు బయటపడినట్లు తీర్మానంలో పేర్కొన్నారు. 1. పి. కాంగ్రెసువారి కైవారాంగ్రెసు మూల సిద్ధాంతాలే అత్యుత్తమమన్న విధానం పురుగునపడటం. 2. పార్టీ సమైక్యతకు పెద్ద దెబ్బ తగలటం. 3 పార్టీ క్రమశిక్షణను రక్షించవలసిన అగ్ర నాయకులే పార్టీని ఎదిరించటాన్ని ప్రోత్సహించటం. 4. పార్టి కంటే వ్యక్తులే గొప్పవారనే భావం ప్రబలటం. 5. ఆర్థిక కార్యక్రమాలు అమలు జరపటం అనే పేరుమీద రాజకీయ లాభాలను సాధించే ప్రయత్నం. 6. పార్టీలో చీలిక తేవటానికి ప్రయత్నించటం ద్వారా ప్రజాస్వామ్య సోష

(మిగతా 3 వ పేజీలో)

పార్టీ ఐక్యతకై ఓటింగ్ స్వేచ్ఛ

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో పనవైఖరిపై

ప్రధాని ఇందిరాగాంధీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: 'పార్టీలో చీలికను నివారించి, దాని సమైక్యతను పరిరక్షించేందుకే' రాష్ట్రపతి ఎన్నికలో స్వేచ్ఛగా వోటింగ్ చేసే హక్కు ఉండలని తాను సూచించానని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన 40 మంది పార్లమెంటు సభ్యులకు తెలియజేశారు.

తాను ఆ విధంగా చేయనిచో కేంద్రంలో పార్టీలోని కొన్ని వర్గాలు నిస్పృహకు గురి అయి, కొన్ని రాష్ట్రాలలో జరిగిన విధంగా కొన్ని వర్గాలలో వారు పోతు కుదురుకొనే పరిస్థితి ఏర్పడేదని ఆమె అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికకు దారి తీసిన సంఘటనల దృష్ట్యా పార్టీలోని ఇటీవలి పరిణామాలను గురించి తెలుసుకొనేందుకు ఈ సభ్యులు ఆమెను ఇంటివద్ద కలుసుకున్నారు.

పార్టీలోని కొందరు సభ్యుల మనస్సులను ఆందోళనపరుస్తున్న రెండు అంశాల ప్రతిపదికపై తన చర్య ఆధారపడి ఉందని, అవి పార్టీలో చీలిక ప్రమాదం, రాష్ట్ర కమ్యూనిజం వైపు దారితీస్తున్నాయన్న ఆలోచన అని ఆమె అన్నారు.

కాంగ్రెసు అధిష్ఠాన వర్గంలోని ఒక వర్గంవారు, తమ సమాజ వైఖరి ద్వారా పార్టీని రెండు విభిన్న వర్గాలుగా చీల్చడానికి ప్రయత్నిస్తుండడం తనకు ఆందోళన గొలిపిందన్నారు.

ఇంతవరకు పార్టీ నిర్ణయాలు ఏకాభిప్రాయం ప్రాతిపదికపైనే లేక మెజారిటీ

(మిగతా 3 వ పేజీలో)



కాంగ్రెసుపార్టీ భవిష్యత్‌స్వరూపం

సిండికేట్, ప్రధాని వర్గీయుల ఊరిపోగానం: నాయకుల ధోరణిలో నిరాసక్తం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 రాష్ట్రపతిపదవికి కని విని ఎరుగని రీతిన నిన్న జరిగిన ఎన్నికల అనంతరం కాంగ్రెసు పార్టీలోని ప్రత్యర్థి వర్గాలు రెండూ తమ తమ "అభ్యర్థులకు వచ్చిన వోట్లను మదింపు చేసుకుంటూ" ఇక జరుగబోయేది ఏమిటన్న విషయమై నిన్న రాత్రి వూహాగానాలు ప్రారంభించాయి.

రాష్ట్ర రాజధానీ నగరాలనుంచి పోలింగ్ వివరాలు అందుతున్న కొద్దీ, "పార్టీ భవిష్యత్ స్వరూపం ఏమిటి? ఈ అస్తవ్యస్తమైన యుద్ధం ఇప్పటికైనా సమాప్తమైనట్లేనా?" ఇత్యాది ప్రశ్నలు కాంగ్రెసు వర్గాలలో వినవస్తున్నాయి.

నిన్నటి పోలింగ్‌లో "వోటింగ్ స్వేచ్ఛ వాయులే" వోట్లు ఎన్ని? అన్న ప్రశ్నకుమల్లేనే ఈ ప్రశ్నలకు కూడా రకరకాల సమాధానాలు వస్తున్నాయి.

శ్రీ సంజీవరెడ్డికి వోటు చేయాలని పార్టీ ఇచ్చిన ఆదేశాన్ని ధిక్కరించిన వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని "సిండికేట్" వర్గ సభ్యులు పలువురు బాహాటంగా కోరుతున్నారు. శ్రీమతి గాంధికి "అల్పసంఖ్యాకవర్గం మద్దతు మాత్రమే ఉన్నట్లు బుజువైనందున" ఆమె ఇక పార్టీ నాయకులలాగ కొనసాగరాదని వారిలో కొందరు అన్నారు. ఇట్లా అన్న వారిలో పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సభ్యులు కూడా కొందరు ఉన్నారు.

అయితే ప్రధానమంత్రి మద్దతుదారులు కూడా శ్రీ వి. వి. గిరి గెలుస్తారని అంత గట్టిగానే జోస్యం చెబుతున్నారు. ఆమె సహచరులలో ఇద్దరు సీనియర్ నాయకులు 'మా కృషి ఫలించింది గాని, ఆశించినంతగా ఫలించలేదు" అని అన్నారు.

తమ ప్రత్యర్థులపై "చర్య" తీసుకోవాలని సిండికేట్ వర్గీయులు అంటున్నప్పటికీ 'పగ' తీర్చుకోవాలన్న ఆలోచన ఉభయవర్గాల నాయకులకు ఉన్నట్లు కనిపించడం లేదు.

రాష్ట్రపతి పదవికోసం యుద్ధం చేయడం పూర్తి అయినందున ఉభయవర్గాలు కలసికట్టుగా పని చేసే మార్గాలన కనుగొనాలన్న దొరణిని వారు వ్యక్తం చేశారు.

శ్రీయుతులు నిజలింగప్ప, మొరార్జీదేశాయ్ అతుల్యహౌస్ కామరాజులతో సమాలోచనలు జరిపిన అనంతరం శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ "అందరం కలసి పనిచేయాలి కాబట్టి" శ్రీమతి గాంధి నిగూఢార్థం వచ్చేలా మాట్లాడటం తమకు ఇష్టంలేదని అనడానికి ఇందుకు సూచన.

అయినప్పటికీ కాంగ్రెసు సంస్థకు 'తిరిగి పూర్వ' కలిగించినందుకు శ్రీమతి గాంధిని 'ఆమె సహచరులను" శ్రీ పాటిల్ విమర్శించకుండా ఉండలేకపోయారు.

అయితే పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసినవారిపై చర్య తీసుకునే అవకాశం లేదని ఆనే పిలుపు లేదు. ఆగస్టు 20వతేదీన రాష్ట్రపతి ఎన్నిక ఫలితం ప్రకటించబడేలోగానే వారిపై చర్య తీసుకోవడం జరుగదని.

శ్రీయుతులు జగ్జీవన్‌రామ్, సఫ్రుద్దీన్ అలీఅహమ్మద్‌లను పార్టీనుంచి సస్పెండ్ చేస్తారనీ, శ్రీమతి గాంధిని సంజాయిషీకోరడం జరుగుతుందనీ వదంతులు వ్యాపించాయి.

శ్రీ సంజీవరెడ్డికి వోటు చేయాలన్న పార్టీ ఆదేశాన్ని ధిక్కరించిన వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని పలువురు పార్లమెంటు సభ్యులు నోటి మాటగానో, లిఖిత పూర్వకంగానో కోరడం జరిగింది.

ఇందుకు ప్రతిగా శ్రీ నిజలింగప్పను,ఆయన సహచరులలో కొందరిని "అభిశంసించేందుకు" అఖిలభారత కాంగ్రెసుసంఘ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించే ప్రయత్నం గట్టిగా జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

కాంగ్రెసుపార్టీ అత్యల్పమైన మెజారిటీలో ఉన్న కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై నిన్నటి పోలింగ్ ప్రభావం ఎలా ఉంటుందన్నవిషయం కూడా రాజకీయ వర్గాల వారు నిన్న చర్చించారు. ఈ సందర్భంలో తరచు ఉత్తరప్రదేశ్‌ను పేర్కొనడం జరిగింది.

నిన్న సాయంత్రం బృందాలు బృందాలుగా పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. శ్రీ నిజలింగప్ప అస్వస్థులుగా ఉన్నందున ఆయనవద్దకుకూడా కొంతమంది వెళ్లారు.

'ఆబెడపట్లు భారత్ వైఖరి మారాలి'

సిద్ధాంతానికి మెమోరాండం సమర్పించాలని

పార్లమెంటరీ సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 ఐక్యరాజ్య సమితిలో టిబెట్ సమస్యపై భారత ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించాలని కోరుతూ పార్లమెంటులోని టిబెట్ వ్యవహారాల సంఘం కేంద్రానికి ఒకలేఖ పంపదలచింది.

ఈ లేఖ ముసాయిదాను తయారు చేయవలసిందిగా ఈ సంఘం తమ అధ్యక్షుడైన శ్రీ ఎం. సి. చాగ్లాను కోరింది. టిబెట్ వ్యవహారాల సంఘం చేపక్కుడ శ్రీ చాగ్లా అధ్యక్షతన సమావేశమైంది. టిబెట్ సమస్యను సమీక్షలోని వలన విముక్తి ఉపసంహారానికి నివేదించాలని ఈ సమావేశంలో సూచించబడింది.

సమావేశానంతరం శ్రీ చాగ్లా పత్రికలవారితో మాట్లాడుతూ టిబెట్ సమస్యపై భారత్ తటస్థ విధానం అనుసరిస్తున్నదని టిబెట్‌కు స్వపరిపాలన అధికారం ఇవ్వడం ముఖ్యం కాబట్టి భారత ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించాలని తాము కోరుతున్నామన్నారు.

భారత్ చైనాలు స్నేహంగా ఉన్నరోజులలో టిబెట్ పట్ల భారత్ తన విధానాన్ని రూపొందించుకున్నదని, కాని చైనా ఇప్పుడు భారత్‌కు వ్యతిరేకమే గాకుండా పాకిస్తాన్‌తో చేతులు కలిసిందని, ఇలాంటి స్థితిలో తన విధానాన్ని తిరిగిపరిశీలించి, టిబెట్‌పై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

ఫోన్ 32128 తంతి: "KARIMBEEDI"
మా భాగాదారులకు, పోషకులకు, డిస్ట్రిబ్యూటర్లకు మరియు ఆంధ్ర ప్రజలందరకు మా హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు

కరీం బీడీలు,
&
కరీం జూనియర్ బీడీలు
వాడండి
అసంఖ్యాకుల ఆదరణ గలవి!
తయారుచేయువారు:
ఎం. జగ్రూల్ హక్, ప్రొప్రయిటర్,
కరీం బీడి వర్క్సు & ట్రేడ్ (నం. 1) 55, తపేచ్‌బిడ్డి రోడ్, మద్రాసు-21.

శ్రీ అంబికాదేవి శ్రావణోత్సవమ్ జరపండి.
శాశ్వత సౌఖ్యములు బొందండి.
భారత నారీలోకము మేల్కొనుటకు కొత్త అధ్యాయము ప్రారంభమైనది.

ఈ శ్రావణ మాసము చాల ఎక్కువ ప్రభావంతమైనది. గాన ప్రతి గృహిణీ యీ వెల రోజులలోనూ కనీసం ఒక్క రోజైనను శ్రీ అంబికాదేవికి కుంకుమ పూజ చేసి కనీసం 1001 తులుపాకులతో పూజజేసి సహస్రనామార్చనచేసి అంబికా దర్బార్ బత్తీలను వెలిగించి ధ్యానించి పూజావిధానమైన తరువాత యీ కృతి పాడుకొనవలసినది.

వినవమ్మ అంబికా విన్నవించెదమమ్మ
ఈ జన్మలో మాకు నీవె దైవమ్ము తల్లీ— (విన)
పుట్టినది మొదలు నీ సేవయే మాకు
నిత్య మాతన మమ్మ ఓ అంబికా తల్లి— (విన)
తనువంత నీ సేవ చేసేటి భాగ్యమ్ము
కలుగజేయావమ్మ ఓ అంబికా తల్లి— (విన)
కలతలే లేకుండ కాపాడుతూ వుండు
కరుణతో మమ్ములను బ్రోవుమో యమ్మ— (విన)
ఆయురారోగ్యముతో భోగభాగ్యములతో
సిరు లిచ్చి గావవే ఓ అంబికా తల్లి— (విన)
రామచంద్రుని సేవ లందుకోవమ్మ
లోక కళ్యాణమ్ము గావించు మమ్మ— (విన)

అంతరము పోగ వెలిగించి యీ సంగళ హారతి పడుకొనవలయును.
మము అయ్యేంతవరకు అంబికా దర్బార్ బత్తీలను వెలిగించుట చాల [illegible]
అందుకోవమ్మ హారతి శ్రీ అంబికా తల్లి (అం)
హృదయమే కర్పూరముగ వెలిగించిన హారతి (అం)
పంచేంద్రియము లన్ని స్తుతియించె నీ నామము (అం)
మనువే నీ కర్పణగా అర్పించెదమమ్మ జననీ (అం)
కలకార్య జయము లొసగి సంకల్పసిద్ధి నొసగి (అం)
జనమాయా సేవలనూ అందుకునే అంబిక తల్లి (అం)
భక్తితో యీ ఆరాధన నల్పి (అంబికాదేవి కరుణకు పాత్రులు కండి

AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS
అంబికా దర్బార్ బత్తీ తయారుచేయువారు:
అంబికా కెమికల్ ప్రోడక్ట్సు
[రిజిస్టర్డు] ఏలూరు. [ఆంధ్ర ప్రదేశ్]

ఏజెంట్లు కావలెను

డైరెక్టు లక్షణ [illegible] ఎన్నదగిన వైన [illegible]

Plastic Enterprises 137 Mahatma Gandhi Road, Calcutta-

అనంతపూరు మునిసిపాలిటీ

కావలెను

ఈ క్రింది పనులము దారునికి తేది 30—8—69 లేక అంతకు ముందుగా, పూర్తి అర్హతలు గల స్త్రీ అభ్యర్థుల నుండి టి.ఇడి. లేఖల అపేక్షించుట ఉద్యోగములు—కి దరఖాస్తులు కోరబడుచున్నవి. (ఇందులో ఒక ఖాళీ షెడ్యూల్ తెగలవారికి కేటాయించబడినది)

ఏ. సుబ్బారావు, శాస్త్రకారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

ఆత్మకూరు (కర్నూలు జిల్లా)

తలవ వేలము

కర్నూలు జిల్లా, ఆత్మకూరు అటవీ శాఖలోని పోలు, స్మాల్ టింబరు విల్లర వలయము మరియు కొండింగు పోలు, నర్సరీ నిరియా వేలములు ఆత్మకూరు జిల్లా అటవీ శాఖాధికారివల్ల గానీ, వారి ప్రతినిధివల్ల గానీ ఆత్మకూరు జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయ ఆవరణములో 20—8—69 తేది ఉ॥ 11 గం॥ నుండి ప్రారంభింపబడును. వేలం వివరములు వాటి నిబంధనలు ఆత్మకూరు జిల్లా అటవీ శాఖాధికారినుండి పొందవచ్చును. (సం) డి పి. పాండరి, జిల్లా అటవీశాఖాధికారి, ఆత్మకూరు.

పాలసీ పోయినది

ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా (1956 జీవితబీమా కార్పొరేషన్ చట్టం క్రింద స్థాపించ) హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు: శ్రీ పోతనబోయిన పుల్లన్నగారి జీవిత బీమా పై డివిజనల్ ఆఫీసు ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారు జారీ చేసిన S37623839 నెంబరు గల పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ తేది లగాయతు ఒక నెలలోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానియెడల డూప్లికేట్ పాలసీ జారీచేయబడును. (సం) N. జోస్‌జీ, డివిజనల్ మేనేజరు హైదరాబాద్—4. తేది 7—8—69.

ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ

భద్రాచలం సౌత్ డివిజను

వేలము నోటీసు

1969—70 సంవత్సరమునకు భద్రాచలం సౌత్ డివిజనులో వుండివున్న కన్వర్షన్, కాఫీస్ విత్ రిజర్వ్స్ పుల్లకూపులు మరియు 220 కె. వి. లైనులలోని డిపార్టుమెంటువారిచే కొందరు తీసుకొనిపోగా మిగిలిన పలసాయ మూలో మరియు వెదురు కూపు బయ్యాలు తి. 22—8—1969 తేది మధ్యాహ్నం గం. 2—00లకు భద్రాచలం సౌత్ డివిజన్ జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచే గాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని భద్రాచలం వార్డు డివిజను ఆఫీసులో బహిరంగముగా వేలము చేయబడును. గాన కావలసిన వారు వేలం షరతులు వగైరాలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, భద్రాచలం సౌత్ డివిజన్ భద్రాచలంవార్కి వ్రాసిగాని లేక స్వయంగా గాని తెలుసుకొనవచ్చును.

(సం) కే జేమ్సుపాల్

జిల్లా అటవీశాఖాధికారి,

భద్రాచలం సౌత్ డివిజన్, భద్రాచలం.

వ్యాపారము

సూపర్ స్టాంట్స్, షర్టింగులు మరియు కాట్లకు ఎగుమతిదారులవద్ద ఆర్డర్లు పొందుటకు రు. 300/— లేక అధిక కమీషన్ పొందండి. ఉచిత సాంపిల్సుకు వ్రాయండి. Sudesh Textile Mills, Ludhiana.

శ్రీశైలదేవస్థానము, శ్రీశైలం

మంచి తరుణము

శ్రీశైల క్షేత్రముయొక్క చరిత్రను గాని, స్థల పురాణమును గాని తెలుపునట్టి ప్రమాణము (Authentic) గ్రంథమేదీ లేదు. శ్రీశైలం దేవస్థానమువారు శ్రీశైల క్షేత్రముయొక్క చరిత్రను, స్థల పురాణమును, స్కాందపురాణమును యితర ఆంధ్ర సంస్కృత గ్రంథముల సహాయముచే తెలుగులో వ్రాయించదలచుకున్నారు. కనుక శ్రీశైల చరిత్రను, స్థల పురాణమును వ్రాయదలచినవారు వారి యొక్క అనుభవమును వారు యిదివరలో ఏవైన చరిత్రలను గాని, స్థలపురాణములను గాని వ్రాసియున్నయెడల వాటిప్రతులను తెలుపుతూ, వారు కోరు పారితోషికమును, ఇతర షరతులను తెలియవరచుచు యీ క్రింద పంతకము చేసిన వారికి తి. 24—8—69 తేదికి లోపుగా అందజేసుకొనవలయునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(సం) కె మురళీధర్

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

హైదరాబాద్ పండరి వేదాంత పర్దన సంస్కృత కళాశాలలో ఎండిట్ లెక్చరర్ ఉద్యోగమునందు ఏని చేయుటకై ఈ క్రింద తెలుపబడిన అర్హతలు గల వారినుండి తేది 30—8—69 వ లేక అంతకు ముందే చేరునట్లు తిరుపతి, టి. టి. దేవస్థానముల ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్తుతము ఉద్యోగము నందున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా పంపుచూ, ముందుగా ఒక కాపీని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి ఎంపవలెను. దరఖాస్తుదారులు కోరబడిన తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలసి యుండును. ఇంటర్వ్యూ స్థలము తరువాత తెలుపబడును. ఎన్నుకోబడిన అభ్యర్థులు వెంటనే ఉద్యోగమునందు చేరులకు సిద్ధముగా నుండవలెను. తోటి రేక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యమున గల సంస్థలందు లేక స్వతంత్ర సంస్థలందు పని చేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను పై అధికార్ల ద్వారా పంపవలెను. లేదా "నిరాక్షేపణ సర్టిఫికేట్" దాఖలు చేయవలెను. అట్లు చేయనంతట వారి దరఖాస్తులు నిరాకరింపబడును.

అర్హతలు:

శిరోమణి లేక విద్యాప్రవీణ రెండు పైటిల్సు పొందియుండవలెను. లేక దానికి సమానమైన బి. ఓ. ఎల్. డిగ్రీలు పొందియుండవలెను. లేక దానికి సమానమైన పైటిల్సు మీమాంస మరియు న్యాయ అప్పనల్ సబ్జక్టుగా, 1 వ లేక 2 వ తరగతియందు 50% తక్కువ గాని మార్కులతో పరీక్ష అయి వుండవలెను.

జీతము స్కేలు: రు. 250— 15—400 మరియు మామూలు అలవెన్సులు యివ్వబడును.

వయస్సు: 55 యేండ్లలోపు వయసు వారై యుండవలెను.

ఎం తంద్రయాళిరెడ్డి

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

అంధ్ర పచిత్ర వారపత్రిక చదవండి

ఏజెంట్లు కావలెను

కమీషన్ బేసిస్‌పై ఏజెంట్ కావలెను. అంధ్రరాష్ట్రమంతటా పంపిణీ కొరకు విక్రయించుటకు వెంటనే వ్రాయగోరదగిన పత్రిక GMEC 1/17, Linghichetty Street Madras 1.

కావలెను

సలకు రూ. 250/—జీతముపై ప్రతి పట్టణములోను సేల్సుమెన్ కావలెను పూర్తి వివరములకు వ్రాయండి Birla Tea Company Ferozepore Cantt. Punjab

పుస్తకములు

శ్రీరాఘవేంద్ర గైడ్సు 6,7,8,9,10 తరగతి లకు. ఇంగ్లీషు, హిందీ, లెక్కలు, సోషల్, సైన్సు, తెలుగు గైడ్సు. 10వ తరగతి మోడల్ పేపర్సు అన్ని సబ్జక్టులు గలవు. శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—1.

కావలెను

వెలకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిపైన సేల్స్ ఉద్యోగులు కావలెను. ఇంటి వద్ద పనిచేయు వారికి ప్రాధాన్యత. వివరములకు వెంటనే వ్రాయగోరదగినది. Foreign Agencies (66) Box 1456, Delhi—6.

రేడియో & ట్రాన్సిస్టర్ కోర్సు

4 మాసములలో రేడియోలు, ట్రాన్సిస్టర్లు తయారు చేయుట, రిపేరు చేయుటలో పూర్తి శిక్షణ యివ్వబడును. వివరములకు 20 పైసల కవరు పంపవలెను. బ్రిటిష్ రేడియోఇంజనీర్స్, దుర్గాఅగ్రహారం, ఏలూరురోడ్, విజయవాడ—2

తెల్లవెంట్రుకలుండవు

పొగడడంమాకు ఇష్టంలేదు. కాని మా "కేశరంజన్" ఆయుర్వేదిక్ సెంచెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలనూ నల్లగా మారుస్తుంది. మొదట తెల్లవానిని నల్లనిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చునం. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందిన వారి 1000 పైగామాకు వ్రాయియున్నారు. లాభంలేకున్న డబ్బువాపసు. ధర రు. 10/—

NATH AYURVED BHAVAN (రి) P. O. Katri Sarai (Jaya)

ప్రకటన

తెనాలితాలూకా మూల్పూరు గ్రామ కాపురస్తులు కోగంటి వెంకటాసుయ్య గారిధర్మ భూషమ్మ తెలియచేయదేమనగా నా కుమార్తె సౌందర్యవిద్యామూల్పూరు గ్రామంలోనిడి.నెం.174/3రులోని రు.2.25 సెంట్లు డి.నెం.111/1 రులో రు. 0.20 సెంట్లు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నము చేయుచున్నట్లు తెలియుచున్నది. సదరు భూములు నాకుది 30.1 65 లేదీ ఎస్సెస్సీ వారు తనఖా దస్తావేజు transfor దస్తావేజు క్రింద తనఖా పుచ్చుకొని తెలియజేయవలసియున్నది. కోగంటి భూషమ్మ [illegible]

యేరుపల్లి గ్రామపంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా యేరుపల్లి గ్రామపంచాయతీకి 200 లు కుంచపూరు కట్టిన [illegible] తీసుకున్నట్లు తెలిపి రోడ్డు మార్జిన్‌లలోని [illegible] రెండు ఎడురు కర్రలు కల్లు [illegible] పీలువేసిన చెందర్లు [illegible] గారికే గాని వారి అనుమతి పొందిన వారిలోనికేనని తి. 20—8—1969 ఉదయం గం. 10 లకు స్వీకరింపబడును. సదరు చెందర్లు [illegible] రోజున గం. 10—30 లకు [illegible] డిపిజిట్లు తేని చెందర్లు అంగీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పని వేళలు [illegible] లో తెలిసికొనగలరు.

ధరావతు 100 కి

సాక్షి వీరాస్వామి

సర్పంచ్

ఆచంట గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

R O O No 371/68—A Dt13-8-69

[illegible] టకురు, వీధి చెరువు గల పోర్లు [illegible] చేయుటకును, ఎరిగిన వస్తువులకు కాపలా, [illegible] చేయుటకును తి. 25—8—69 తేదీన [illegible] 3 గంటల వరకు [illegible] ఆచంట పంచాయతీ [illegible] కాపరిగారికే [illegible] చేయువారు రూ. 50 [illegible] రాయలు చేయవలసియున్నది. సదరు భూములు వివరములు పంచాయతీ ఆఫీసు పని వేళల కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) సి రత్నయ్యనారాయణ, కార్యనిర్వాహక అధికారి, ఆచంట గ్రామపంచాయితీ.

నాల్గవ ప్రణాళికలో రాష్ట్ర రేవుల అభివృద్ధికై 11 కోట్లు

శాసన సభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: నాల్గవ ప్రణాళికలో 11.6 కోట్ల రూపాయల ఖర్చుతో విశాఖపట్నం రేవు అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయని రాష్ట్ర రేవులు, పశ్చిమ శాఖ మంత్రి శ్రీ ఎస్ ఆర్ ఎస్ అప్పలనాయుడు ప్రకటించారు

శాసన సభలో విన్న శ్రీ సి. వి. కె. రావు, అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ విశాఖరేవులో ఎంట్రెన్స్‌చానల్, జెట్టీబర్త్‌కు బదులుగా క్వేబర్త్ ఏర్పాటు, రైల్వేలైను ఎలక్ట్రిఫికేషన్, రైల్వేలైను ఎలక్ట్రిఫికేషన్, అదనంగా గిడ్డంగుల నిర్మాణం, ఎనుకదింపే యంత్రం కొనుగోలు మొదలైనవి యీ అభివృద్ధి కార్యక్రమంలో చేరి ఉన్నట్లు మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో రేవుల అభివృద్ధి కార్యక్రమం, చేపట్టవలసిన పనులను గూర్చి మంత్రి చెబుతూ మన రాష్ట్రానికి తూర్పున 600 మైళ్ల పొడవున సముద్రతీరం గలదని, విశాఖపట్నం రేవు భారీ రేవుగాను, మచిలీపట్నం కాకినాడ మధ్యరకం రేవులుగాను పరిగణింపబడుతున్నవని వివరించారు.

మన రేవులగుండా జరిగే ఎగుమతి దిగుమతి వ్యాపారం వృద్ధి పొందుతున్నది. 1963—64లో యీ మూడు రేవులకుండా 6.98 లక్షల టన్నుల ముడిఇనుము ఎగుమతి అయింది అని ఆయన వివరించారు. విశాఖపట్నం నుండి ప్రధానంగా పెట్రోలియం వస్తువులు ఎగుమతి దిగుమతి జరుగుతున్నాయి. విశాఖ రేవు నుండి 3.8 లక్షల టన్నుల అభ్రకం, 7.28 లక్షల టన్నుల పెట్రోలియం వస్తువులు ఎగుమతి కాగా, 12.31 లక్షల టన్నులపెట్రోలియం వస్తువులు 3.25 లక్షలటన్నులలోహపు వలు దిగుమతి జరిగినట్లు, బిలాయ్, రూర్కేలా ఉక్కు కర్మాగారాలకు అవసరమైన యంత్రాలు మొదలైనవి కూడా విశాఖ నుండే దిగుమతి చేసినట్లు మంత్రి వివరించారు.

విశాఖరేవు నుండి సంవత్సరానికి 60లక్షల టన్నుల ఇనుప ఖనిజం జపాన్‌కు ఎగుమతి చేయటానికి ఒప్పందం చేసుకోవటం విశాఖరేవుకు సంబంధించినంత వరకు అతి ముఖ్యమైన పరిణామమని మంత్రి అన్నారు. దీనికై 432 మైళ్ల రైలు మార్గం నిర్మితమవుతున్నది. ఇటీవల రేవులో ముడి యినుము ఎత్తే యంత్రం ఏర్పాటు జరిగింది. వంచదార ఎగుమతి కూడా యీ రేవు నుండి పెరుగుతున్నదని మంత్రి చెప్పారు.

నూతన ప్రణాళికా కాలంలో విశాఖపట్నం రేవు అభివృద్ధికై 17.8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు మంత్రి అన్నారు. 1963—64లో ఏర్పాటు చేయబడిన సంస్థతో విశాఖరేవు నిర్వహింపబడుతున్నది. 1964—65లో యీ రేవు ఆదాయం 2.53 కోట్లు, ఖర్చు 1.99 కోట్లు అని శ్రీ అప్పల నాయుడు వివరించారు.

రాష్ట్రంలోని మధ్యరకం రేవులు, చిన్న రేవులను గురించి మంత్రి వివరిస్తూ వీటిని పబ్లిక్ వర్క్స్ శాఖ నిర్వహిస్తున్నదని తెలిపారు. రేవుల అధికారి ప్రధాన కార్యాలయం కాకినాడలో ఉన్నది. అన్ని రేవులపై పరిపాలనా అధికారం కలిగిన యీ అధికారి రాష్ట్రప్రభుత్వానికి సలహాదారుగా ఉన్నారు. రాష్ట్ర వాణిజ్య ప్రణాళికలో వివిధ రేవుల అభివృద్ధికై 62 లక్షలు కేటాయించినట్లు కూడా మంత్రి తెలిపారు.

కాకినాడ రేవులో సంవత్సరానికి 4 నుండి 5 లక్షల టన్నుల వరకు ఎగుమతి, దిగుమతి జరుగుతున్నది 80.60 లక్షల రూపాయిల ఖర్చుతో కొన్ని పథకాలు అమలుజరిపితే యీ రేవు నుండి ఎక్కువ మొత్తము ఎగుమతి దిగుమతికి వీలుంటుంది.

మచిలీపట్నం రేవులో యిది వరకు 2.71 లక్షల టన్నులమేరకు ఎగుమతిదిగుమతిజరిగేది. 1965—66లో యిది 0.92 లక్షల టన్నులకు పడిపోయింది. ప్రస్తుతం ఆ రేవులో ఏమీ సరుకు రవాణా జరగడం లేదనే చెప్పవచ్చు. కనీసం 70.73 లక్షల రూపాయలతో పథకాలు అమలు జరిపితే కనీ ఆ రేవులో కొంత వ్యాపారం జరుగదు. అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగిన తరువాత యీరేవు నుండి సంవత్సరానికి 7 లక్షల టన్నుల వరకు రవాణా అవుతుందని అంచనా.

రాష్ట్రంలో చిన్న తరహా రేవులుగా భావువా కళింగపట్నం (శ్రీకాకుళం జిల్లా) భీమిలిపట్నం (విశాఖ) వరసవూరు (పశ్చిమ గోదావరి) వాడరేవు(గుంటూరు జిల్లా) కృష్ణపట్నం(నెల్లూరు) రేవులు ఆరింటిని ఏరిగణిస్తున్నట్లు, ఎగుమతి యీ రేవులలో ఎటువంటి వాణిజ్యం జరుగటం లేదని మంత్రి అన్నారు. వీటిలో వాడరేవు గుండా పుగాకు ఎగుమతికి అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

—:o:—

నెదర్లాండ్స్ ఫెలోషిప్‌లు

ఇద్దరు ఆంధ్రులకు లభ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : నెదర్లాండ్స్ ప్రభుత్వం 1969—70 సంవత్సరానికి 9 మంది శాస్త్రవేత్తలకు "ఫెలో షిప్‌లు" ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్ ఎం. సి. శేఖర్, శ్రీ వి.ఆర్. రావు లకు ఈ ఫెలోషిప్ లభించింది.

శ్రీ సంజీవరెడ్డి విజయ సూచన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ గిరికి తమపార్టీ మద్దతుప్రకటించారట.

ఎన్నికల తర్వాత వచ్చే పరిణామాలు

మొదటి లెక్కింపులో ఎవరూ నెగ్గరని, రెండవ లెక్కింపులో శ్రీ రెడ్డికి మంచి అవకాశాలు ఉన్నాయని, అక్కడ ఒక అభిప్రాయం ఉంది. ఎన్నికలపై ఎవరూ అంత ఆసక్తి చూపడం లేదు. ఎన్నికల తర్వాత వచ్చే పరిణామాలను గురించే అంతా మాట్లాడుకుంటున్నారు.

శ్రీ గిరి వెళ్లితే, శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యులను రాజీనామా అన్నారని కోరవచ్చునని కొందరు భావిస్తున్నారు. బోర్డు విస్తరించిన అభ్యర్థి వోడిపోవడం వల్ల, వారిని రాజీనామా ఇవ్వాలని శ్రీమతి గాంధి కోరవచ్చు.

శ్రీమతి గాంధి పై చర్య తీసికోవాలని పార్లమెంటరీ బోర్డు కోరుతూ, ఆమెను రాజీనామా ఇవ్వాలని అడగవచ్చు. కాని అంగీకారం నిరాకరించగలదని అనుకుంటున్నారు.

సిండికేట్ ఆలోచన ఏమిటో యింకా ఏమీ తెలియదు. అయితే భారతదేశపు కమ్యూనిస్టుల నుంచి కాపాడడానికి వీరు పోరాడతారు.

ఈ సంఘర్షణలో యు. పి. మంత్రి వర్గం పతనం కావచ్చు. కేంద్ర మంత్రివర్గం భవిష్యత్తుపై తీవ్రపరిణామాలు సాగుతున్నాయి.

ఆర్. టి. పార్థసారథి విశ్వాసం

మద్రాసు, ఆగస్టు 17: రాష్ట్రంలో పదవ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. సంజీవరెడ్డి కార్మికపార్టీ మెజారిటీతో గెలుస్తారని రాష్ట్రంలోని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్ టి. పార్థసారథి తెలిపారు.

శ్రీ సంజీవరెడ్డి సమీపాన 30 వేల వోట్ల ఆధిక్యతతో గెలుస్తారని, రెండవ వోట్ల లెక్కింపులోనే ఈ మెజారిటీ వస్తుందని అయన వివరించారు.

శ్రీ పార్థసారథి ఈ సిద్ధాంతాన్ని [illegible] ఎవరు [illegible] రాష్ట్రపతి ఎన్నికలో [illegible] వారు [illegible] వారు [illegible] అయిన వివరించారు.

శ్రీ గిరి [illegible] వారు [illegible] అయిన అన్నారు.

ఫర్నాండెజ్ అంచనా

శ్రీ [illegible] గెలుస్తారని [illegible] అన్నారు. [illegible] శ్రీ గిరి [illegible] వారు [illegible] తెలియజేశారు.

శ్రీ గిరికి [illegible] వరకు [illegible] తెలియజేస్తారని అయిన అన్నారు.

[illegible] రాష్ట్రపతి [illegible] శ్రీ [illegible] ఎన్నికలో [illegible] వోటు చేశారని అయిన అన్నారు.

ప్రధాని. కాంగ్రెసు అధ్యక్షుల ఉత్తర ప్రత్యుత్తరాలు

ఢిల్లీ కోర్టులో దరఖాస్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 రాష్ట్రపతి పదవికి ఎన్నికలు ప్రచారం సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు బహిరంగపరచవలసిందని కోరుతూ, శ్రీ ఎం. ఎల్. సిధ్వా అనే న్యాయవాది ఢిల్లీలోని జిల్లా మేజిస్ట్రేటు శ్రీ కె. కె. భసిన్ కోర్టులో దరఖాస్తు చేసుకున్నారు.

శ్రీ నిజలింగప్ప, మాజీ ఉపప్రధాని మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారంలో బహిరంగ కల్పించుకుంటున్నారనీ, శ్రీ ఎంజీపరెడ్డికి వోటు చేయవలసిందిగా వోటరను ఎత్తిడి చేస్తున్నారనీ ఆరోపిస్తూ, ఆగస్టు 14వ తేదీన శ్రీ సిధ్వా ఈ కోర్టుకు ఫిర్యాదు చేశారు.

శ్రీ భసిన్ పరోక్షంలో ఈ దరఖాస్తును సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ అశోక్‌కపూర్ స్వీకరించారు. విచారణ ఆగస్టు 23వ తేదీన జరుగుతుంది.

నిజలింగప్పకు జగ్‌జీవన్ రామ్, అహ్మద్‌ల కొత్తలేఖ

ప్రతిపక్షాలతో చర్చకు అభ్యంతరం

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కేంద్ర మంత్రులు శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్‌లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు మొన్న రాత్రి మరో లేఖను వ్రాశారు. రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోడానికి స్వతంత్ర, జనసంఘం నాయకులతో శ్రీ నిజలింగప్ప చర్చలు జరిపినందుకు వారు తమ వ్యతిరేకతను వుపసంహరించారు.

శ్రీ నిజలింగప్ప చర్చల పట్ల రాజ్యసభ, లోక్‌సభ సభ్యులలో సగంమందికి పైగా తమ సందేహాలు, అపోహలు పాలుపంచుకొంటున్నారని వారు తెలిపారు.

వోటింగ్ స్వేచ్ఛ కావాలన్న తమ వాదాన్ని పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సయినా ఈ అభ్యర్థి కృషిలో కాంగ్రెసు అధ్యక్షుడు అంగీకరించగలరన్న ఆశను వారు వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుని విచారం

ఈ లేఖకు శ్రీ నిజలింగప్ప జవాబిస్తూ కాంగ్రెసు అభ్యర్థి వోటమికి కృషి చేయడానికి పై ఇద్దరు కృతనిశ్చయులు కావడం చాలా విచారకరం అన్నారు.

"మనలందర్నీ సెంచి, పోషించిన గొప్ప సంస్థను దెబ్బ తీయడానికి మీ లక్ష్య సాధన కోసం మీరు వెనుకాడడం లేదు. ఇది చాలా దురదృష్టకరం" అని ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో పోలింగ్ తీరు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : భారతజాతి నూతన రాష్ట్రపతిని ఎన్నుకున్నది. అయితే బుధవారం నాడు బాలట్ పెట్టెలు తమ రహస్యాన్ని వెల్లడించినతరువాత మాత్రమే ఆయన పేరు తెలుస్తుంది.

నిన్న రాత్రి ప్రొద్దుపోయే వరకు అందిన సమాచారాన్ని బట్టి వివిధ రాష్ట్రాలలోఆయా అభ్యర్థులకు ఈ దిగువ విధంగా వోటు లు పడినట్లు తెలుస్తోంది.

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ శాసన సభలోని మొత్తం 291 మంది సభ్యులలో 277 మందిసభ్యులు వోటు చేశారు వరదల మూలంగా రోడ్డు రవాణా సమస్యలు విచ్ఛిన్నమై 14 మంది సభ్యులు పోలింగుకు హాజరు కాలేక పోయారు.

కాంగ్రెసు పార్టీలో అధిక సంఖ్యాకులు పార్టీ అభ్యర్థి శ్రీ ఎస్. సంజీవరెడ్డికి వోటుచేశారని అధికార పక్షం వారు చెబుతున్నారు.అయితే శ్రీ వి. వి. గిరి పిద్దతుదారులు మాత్రం 75 మంది నుంచి 80 మంది కాంగ్రెసు సభ్యులు శ్రీ గిరికి వోటు చేశారని తెలుస్తోంది. కాంగ్రెసువాదులు ఈ వాదనను ఖండించి నవో అయితే 40 మంది తిరుగుబాటు కాంగ్రెసు వాదులు శ్రీ గిరికి వోటు వేసి ఉండవచ్చునని వారు తెల్పారు.

ఎస్. ఎస్. పి., కమ్యూనిస్టు, ప్రగతిశీల ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు, ఇండిపెండెంట్లు 30 మందికి పైగా మొదటి ప్రిఫరెన్స్ వోట్లు శ్రీ గిరికి వేశారని కూడా శ్రీ గిరి పిద్దతుదార్లు అంటున్నారు.

58 మంది [illegible] సభ్యులు తమ మొదటి వోటు శ్రీ వి. వి. గిరికోసమనీ, రెండవ వోటు శ్రీ సంజీవరెడ్డికి వేశారు. రాజమాత విజయరాజేంధియా సుద్దతుదారులతో కూడా లోక్‌సేవక్‌దల్ మొదటి వోటు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ వి. వి. గిరికోసం మధ్య [illegible] అయినట్లు

ఉత్తర ప్రదేశ్

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సంజీవరెడ్డిని బలపరుస్తున్న కాంగ్రెసువాదులు వెలువడ్డ గణాంకాలబట్టి మొత్తం 216 మంది కాంగ్రెసు ఎం. ఎల్. ఏ.లలో సుమారు 40 నుంచి 60 మంది వరకు మాత్రమే శ్రీ గిరికి వోటు వేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రధానమంత్రి సుద్దతుదారులు మాత్రం శ్రీ గిరికి 100 నుంచి 120 మంది వరకు వోటు చేశారని అంటున్నారు.

బి. కె. డి. శాసన సభ పార్టీ 16వ తేదీ ఉదయం సమావేశమై, శ్రీ దేశముక్‌కు మొదటి వోట్లు, శ్రీ గిరికి రెండవ వోటు ఇవ్వాలన్న నిర్ణయాన్ని పాటించవలసిందిగా సభ్యులను కోరింది అయితే పరిస్థితి మారి ఉండటం దృష్ట్యా మొదటి వోటు శ్రీ గిరికి, రెండవ వోటు శ్రీ దేశముక్‌కు వేసేందుకు అనుమతించ వలసిందని పలువురు సభ్యులు పార్టీ నాయకుడు శ్రీ

(మిగతా 5 వ పేజీలో)

ఆకాశవాణి

మంగళవారం, ఆగస్టు 19

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.45 సంకీర్తనం.

మ:—11.45 ఉన్నత పాఠశాలకు విజ్ఞానశాస్త్రపాఠం 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కర్నాటక 1.40 చిత్రసీమ 2.00 లలిత సంగీతం 2.10 ఉన్నత పాఠశాలకు

సా:—6.05 పాంతియ వార్తలు 6.20 వ్యవసాయదారులకు 6.30 గానసుధ లరేడియో నాటిక 7.15 పద్మావతం 7.30 లలిత సంగీతం 7.45 వార్తావాహిని 8.00 మీరుకోరిన పాటలు 8.30 గానసుధ 9.15 భరతవాక్యం 9.30 పత్రికాలపు పత్రయ్య— సంక్షిప్త నాటకం 10.35 జనగణమన

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగమ సంగీత 7.00 సితార్.

మ:—2.00 శాస్త్రీయ సంగీత 2.20 శాస్త్రీయ సంగీత్.

రా:—8.25 సితార్ 9.00 చిత్రతుంగ 10.00 సితార్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ.—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 హార్మోనిక్ 6.50 పాటలు 7.15 వి.బి. కనకదుర్గ 7.45 సంగీత శిక్షణ 8.30 వీణ

మ:—11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 వీడి 2.00 పాటలు

సా:—5.30 వీణ 6.05 పాంతియ వార్తలు 6.15 పురాణకాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 7.15 సంగీతం 7.45 రేడియో వార్తావాహిని 8.00 పుస్తక సమీక్ష 8.25 గానసుధ 9.15 భరతవాక్యం 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.05 తుంగభద్రగళి 6.30 వేద కార్యక్రమ వివరణ 6.35 అరుల్‌వాక్కు 6.45 సంగీతామృతం 7.30 అ. భా. రూపక కార్యక్రమ సమీక్ష 8.15 కె. కల్పకం 8.45 గీత సంజరి 9.15 ఎల్. ఎస్. సామయాలం 10.30 సామూహిక

మ:—11.55 పాంతియ సెయిదిగళ్ 12.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వార్తలు.

సా.—5.30 కార్మికుల కార్యక్రమము 6.05 పాంతియ సయిదిగళ్ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 8.00 పుస్తకసమీక్ష 8.15 కావుకట్టి చరితం 8.45 వయోలిన్ 9.15 [illegible] 10.00 జనగణమన.

రంజని 6.45 హార్మోనిక్ 6.50 పాటలు 7.15 వి.బి. కనకదుర్గ 7.45 సంగీత శిక్షణ 8.30 వీణ

మ:—11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 వీడి 2.00 పాటలు

సా:—5.30 వీణ 6.05 పాంతియ వార్తలు 6.15 పురాణకాలక్షేపం 6.25 వ్యవసాయదారులకు 6.30 కల్పలత 7.15 సంగీతం 7.45 రేడియో వార్తావాహిని 8.00 పుస్తక సమీక్ష 8.25 గానసుధ 9.15 భరతవాక్యం 10.35 జనగణమన.

ఓటింగ్ స్వేచ్ఛకై ప్రధాని పట్టుపట్టు

నిజలింగప్పకు వ్రాసిన కొత్త లేఖలో స్పష్టీకరణ: కాంగ్రెస్ అధ్యక్షుని "హామీలకు" నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 17: రాష్ట్రపతి ఎన్నికలో జరిగే ఎన్నికలలో ఓటింగ్ స్వేచ్ఛ వుండాలన్న వాదానికే తాను కట్టుబడివున్నానని ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు మొన్న రాత్రి వ్రాసిన లేఖలో మరోసారి స్పష్టం చేశారు.

ఈ అసాధారణమైన పరిస్థితిలో అంతరాత్మ చెప్పినట్లుగా నడుచుకునే స్వేచ్ఛను సభ్యులకు ఇచ్చినట్లయితే పార్టీలో విశ్వాసం పునరుద్ధరణ

ఆంధ్ర, మద్రాసు క్రికెట్ పోటీ డ్రా

విజయవాడ, ఆగస్టు 17 : ఆంధ్ర, మద్రాసు జట్ల మధ్య ఇక్కడ జరిగిన దక్షిణ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీ నేడు డ్రాతో ముగిసింది.

ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు తీసింది. జట్టు నాయకుడు మహేంద్రకుమార్ సెంచరీ కొట్టాడు, మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో బదు వికెట్లు నష్టానికి 309 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది.

మద్రాసు జట్టులో దాత్రీ సెంచరీ కొట్టాడు.

నేడు రెండవ ఇన్నింగ్స్‌లో 128పరుగులకు ఆలౌట్ అయింది. అప్పటికి 37 నిముషాల వ్యవధి మాత్రమే మిగిలింది. మద్రాస జట్టు గెలవాలంటే ఈ 37 నిముషాలలో 78 పరుగులు తీయవలసివున్నది. ఈ 37 నిముషాల ఆట స్పేక్టకులను చూపివేసింది. ఆంధ్ర బవులర్లు చిన్న సింగయ్య, వెంకట్రావులు మద్రాసు అగ్రశ్రేణి బ్యాట్స్‌మన్‌లయిన వెంకటరాఘవన్ రాజగోపాల్, సత్యేందర్ సింగ్‌లను ఇట్టే అవుట్ చేశారు.

మరో మద్రాసుఆటగాడు నజీమ్ హుస్సేన్ రన్ అవుట్ అయ్యాడు.ఆటముగిసేసమయానికి మద్రాసు 4 వికెట్ల నష్టానికి 60 పరుగులు తీసింది. ఆట డ్రా అయింది. ఈ పోటీలో సెంచరీలు కొట్టినవారికి, ఎక్కువ వికెట్లు పడగొట్టినవారికి శ్రీమతి మక్కామల నాగభూషణం తలా 150 రూపాయల రొక్కం బహుమతులను ఇచ్చారు.

స్కోరు వివరాలు : ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్ : డి. మహేశ్వరసింగ్—0, సుల్తాన్ సలీం — 39, చంద్రశేఖరరావు—37, మహేంద్రకుమార్ (నాట్‌అవుట్)109, జి. ఎస్. ఎస్. రాజు—23, కె. పి. రామమూర్తి 16, ప్రసాద్—1, జి. చిన్న సింగయ్య—13, ఆర్. పి. గుప్తా—3, వెంకటరావు—0, ఎం. ఎల్. ప్రభాకరరాజు—0, అదనం—18, మొత్తం 259.

మద్రాసు మొదటి ఇన్నింగ్స్ :బెల్లియప్ప 15, రాజగోపాల్—89, దాత్రీ—134, వెంకటరాఘవన్—31, నజీమ్ హుస్సేన్—8, సత్యేందర్‌సింగ్—16 (నాట్‌అవుట్) శ్రీధర్ (నాట్ అవుట్)—7, అదనం—9, మొత్తం 5 వికెట్లకు 309 పరుగులు (డిక్లేర్.

బవులింగ్ వివరాలు వెంకటరావు 18—1—16—2, గుప్తా 8—3—19—0, చిన్న సింగయ్య 15—4—53—3, మహేంద్రకుమార్ 19—178,—0,ప్రభాకరరాజు 18—2—34—0, జకీమ్11—2—35—0, శ్రీరామమూర్తి 5—0—21—0, వికెట్ల పతనం : 1—20, 2—223, 3—264, 4—278, 5—297. ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్ : సుల్తాన్ సలీం—6, చంద్రశేఖరరావు—0, జి. ఎస్. ఎస్. రాజు (ఎల్. బి. డబ్ల్యు)—29,మహేశ్వరసింగ్—27,సింగయ్య—10, వెంకటరావు—10, ప్రసాద్—1, గుప్తా (ఎల్. బి. డబ్ల్యు)—1 ప్రభాకర రామమూర్తి (రన్‌అవుట్)—12, మహేంద్రకుమార్—26.అదనం—6, మొత్తం 128.

బవులింగ్ వివరాలు : థామస్ 7—4—4—0, కళ్యాణ సుందరం 13—8—5—3, నజీమ్ హుస్సేన్ 6—3—10—0, వెంకట రాఘవన్ 21—6—47—1, వి. వి. కుమార్ 2.03—6—41—3, సత్యేందర్‌సింగ్3—1—5—1వికెట్ల పతనం 1—14, 2—20, 3—38, 4—63, 5—75,6—108,7—125,8—127 9—128, 10—128 మద్రాసు రెండవ ఇన్నింగ్స్: రాజగోపాల్—15, వెంకటరాఘవన్—0, సత్యేందర్‌సింగ్—13, నజీమ్ హుస్సేన్ (రన్ అవుట్)—6, బెల్లియప్ప 1 (నాట్‌అవుట్) దాత్రీ—21 (నాట్‌అవుట్) అదనం—4, మొత్తం60(వాలుగు వికెట్లకు) బవులింగ్ వివరాలు : వెంకటరావు 5—0—41—1,గుప్తా1—0—7—0.సింగయ్య 3—0—8—2, వికెట్ల పతనం: 1—22, 2—22, 3—37, 4—58 ఆట మధ్యలో వుండగా మద్రాసు జట్టు నాయకుడు బెల్లియప్పకు దెబ్బతగిలింది. ఆంధ్రకు మూడు పాయింట్లు, మద్రాసుకు ఆయిదుపాయింట్లు వచ్చాయి.

పారీ ఐక్యత: ప్రధాని వివరణ

(1వ పేజీ తరువాయి)

మీద పార్టీ వైఖరి ఏలా ఉంటో గమనించి దాని ప్రాతిపదికపైనే ఆధారపడి చేయబడుతున్నదని, కాని ఇప్పుడు వైఖరి మారిందని ఆమె అన్నారు.

పార్టీ నాయకత్వంలోని ఒక వర్గం పూర్తిగా కాంగ్రెసు సిద్ధాంతాలు, ఆర్థిక కార్యక్రమం, విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పొత్తు కుదుర్చుకొంటున్నదని, ఇది ఇతరులకు బాధ కలిగించిందని ఆమె అన్నారు.

పార్టీ నాయకులలో ఒక వర్గంవారు ఇతర రాజకీయ పక్షాలతో జరిపిన చర్చల విషయమై కొందరు సభ్యులు తప్పుడు ప్రకటనలు చేశారని శ్రీమతి గాంధి అన్నట్లు తెలుస్తున్నది.

ఏమైనా తాను ఫలానా అభ్యర్థిని బలపరచవలసిందిగా సభ్యులను కోరలేదని, పార్టీలో తీవ్రమైన చీలిక నివారించేందుకు, పార్టీ ఐక్యత పరిరక్షణకుగాను స్వేచ్ఛగా వోటు వేయవలసిందిగా కోరానని ఆమె తెలిపారు.

పార్టీ ఐక్యత విషయంలో తీవ్రమైన సందేహాలు వ్యక్తం చేసిన లధిక సంఖ్యాకులైన సభ్యుల వాంఛితాలను తాను విస్మరించజాలనని ఆమె చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రజలను కమ్యూనిజం వైపు గొనిపోతున్నది తాను కాదని, నాయకత్వంలోని వర్గ వైఖరి ప్రజలను నిస్పృహకు గురి చేసి కాంగ్రెసుకు బయటివారితో పొత్తు కోరేట్టు చేస్తున్నదని ఆమె అన్నారు.

పార్టీ సిద్ధాంతాలకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉన్నానని, ఇతర రాజకీయ పార్టీలతో విస్తృతమైన తాను ఎన్నడూ కోరలేదని ఆమె చెప్పారు.

కాంగ్రెసులో ఉభయ వర్గాల మధ్య పోరు

అరుణ అరోరా ప్రకటన

కాన్పూరు, ఆగస్టు 17 : కాంగ్రెసులో రెండు వర్గాలమధ్య సఖ్యతకు ఐక్యతకు వైషమ్యం ప్రారంభమైనదని ఎం.పి. అరుణ్‌అరోరా అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి 'పురోగమన శక్తుల నాయకురాలగా నిలబెట్టుకున్నారని శ్రీ అరోరా అన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప స్వతంత్రత్వాన్ని, జనరంజక పార్టీలతో ఆనుకున్న కన్నా విస్తృత ప్రాతిపదికమీదనే మాట్లాడి ఉండవచ్చునని, ఇందులో సందేహం అక్కరలేదని అన్నారు.

శ్రీమతి గాంధి అధికారంలోనికి తొలగించబడినదే సిండికేట్ కృషి చేస్తున్నదని, ధ్యాంకుల జాతీయీకరణతో అది కష్టతరమైనదని శ్రీ అరోరా అన్నారు.

శ్రీ అరోరా అభిప్రాయంలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమవాలి. శ్రీ నిజలింగప్పపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని పెట్టాలి. దేశ కార్యక్రమాన్ని ఎన్నుకోవాలి. కొత్త పార్లమెంటరీ బోర్డును ఏర్పాటు చేయాలి.

గత అయిదు వారాలుగా శ్రీ వై. బి. చవాన్ నిర్వహిస్తున్న పాత్ర చాలా నిరాశాజనకంగా ఉన్నదని శ్రీ అరోరా అన్నారు.

ప్రధాని తమ సంప్రతులలో కనీసం మూడు వంతుల మంది తమతో తీరవలసిన అవసరం ఉన్నదని శ్రీ అరోరా అన్నారు.

బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు ఢిల్లీ పయనం

కలకత్తా, ఆగస్టు 17 : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్‌అలీ సలహాపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ప్రతాప్ చంద్రచుందర్ నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి.వి. గిరికి బాహాటంగా ప్రచారం చేసినట్లు ఆరోపించబడిన కొందరు పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు సభ్యుల చర్యలను గురించి పార్టీ నాయకులతో డాక్టర్ చుందర్ చర్చించగలరని తెలుస్తున్నది.

రాష్ట్రపతి ఎన్నిక దృష్ట్యా కాంగ్రెసులో ఏర్పడిన 'రాజకీయ సంక్షోభం' పరిశీలనకు వెంటనే కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేయవలసిందిగా డాక్టర్ చుందర్ కాంగ్రెసు కార్యదర్శిని కోరతారు.

శ్రీ గిరికి అనుకూలంగా ప్రచారం చేసిన సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకునే అవకాశాన్ని గురించి ఇక్కడ వదంతులు వ్యాపించినవి.

రాయలసీమను అభివృద్ధిపరచండి

పదిరోజులలోపల్లాటు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : శాశ్వతక్షామ పీడితమైన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంకోసం పదిరోజులలో రాష్ట్ర ప్రభుత్వంఅధికారులతోను, అనధికారులతోను కూడిన ఒక అధ్యయన మండలిని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ అభివృద్ధి మండలిలో నలభై మంది సభ్యులు వుంటారని, వారిలో శాసన సభ సభ్యులు, శాసన మండల అధ్యక్షుడు, రాయలసీమకు చెందిన మంత్రులు, ఆ ప్రాంతంలోని జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిషత్ అధ్యక్షులు విద్యుచ్ఛక్తి మండల అధ్యక్షుడు, టి. సంజీవరెడ్డి, పరిశ్రమలశాఖ, వ్యవసాయ శాఖల డైరెక్టర్లు మరి కొందరు ప్రభుత్వాధికారులు వుంటారని ముఖ్యమంత్రి అన్నారు.

పన్నెండునుంచి పదిహేనుమందివరకు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కూడా ఇందులో ప్రాతినిధ్యం వుంటుందని కూడా ఆయన తెలియజేశారు.

ఈ మే 8 సాయంత్రం శాసన సభ భవనంలో జరిగిన రాయలసీమ శాసన సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆ తరువాత ఆయన సమావేశంలో జరిగిన నిర్ణయాలను పత్రికలవారికి తెలియజేస్తూ ప్రతి సంవత్సరంవలెనే, ఈ ఏడాది కూడా రాయలసీమలో అనేక ప్రాంతాలలో ప్రజలు తీవ్ర క్షామానికి గురి అయ్యే ప్రమాదం వున్నదని మామూలుగా దుర్భిక్షానికి గురి అయ్యే ఇతర ప్రాంతాలతో సమానంగా కాకుండా, రాయలసీమను ఒక ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయడం అవసరమని అన్నారు.

కనీసం వచ్చే 15 సంవత్సరాలలోనయినా త్వరితగతిని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే కేంద్ర ప్రభుత్వం కొంత ప్రత్యేక శ్రద్ధ చూపించి, రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ పడడం అవసరమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం నిర్వాట చేయబోయే అభివృద్ధి మండలి పదిహేనేళ్ళ ప్రణాళికను ఒక దానిని రూపొందిస్తుందని వాలుగవ పంచవర్ష ప్రణాళికలోను వార్షిక ప్రణాళికలోను చేపట్టవలసిన కార్యక్రమాలను సూచిస్తుందని, చేపట్టవలసిన పథకాలలో కూడా వేటికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలో కూడా నిర్ణయిస్తుందని, ఈ పథకాల అవలను సమీక్షిస్తూ వుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులకు సంబంధించినంతవరకు ప్రభుత్వం పెద్దలను సంప్రతించి వారిని నియమిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

సమావేశంలో ఈ విధంగా నిర్ణయం కాలేదని, ప్రభుత్వం నియామకం అని పత్రికా వుండకూడదని సమావేశం అభిప్రాయపడిందని, వారికి ప్రాతినిధ్యం ఏ ప్రాతిపదికపై లభించాలి అనే విషయం తరువాత నిర్ణయించుకోవచ్చునని అనుకోవడం జరిగిందని రాయలసీమ మహాసభ అధ్యక్షుడు శ్రీ పి. జనిరెడ్డి అన్నారు.

ఈ మండలి కేవలం సలహా మండలిగా మాత్రమే పని చేయాలని అని ముఖ్యమంత్రి స్పష్టీకరించారు. మండలికి కొన్ని చట్టపూర్వకమైన అధికారాలు వుండడం అవసరమని సభ్యులంతా అభిప్రాయపడినారని శ్రీ జనిరెడ్డి అన్నారు. రాయలసీమకు నెందిన దాదాపు 60 మంది సభ్యులు వివిధ రాజకీయ పక్షాలవారు సభకు హాజరైనారు. సభ రెండు గంటలసేపు జరిగింది.

కర్ఫ్యూ విధించిన రోజులు సెలవుగా పరిగణన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : ఇటీవల ఆందోళనల సందర్భంగా కర్ఫ్యూ విధించిన జూన్ 5, 6 తేదీలు ప్రభుత్వోద్యోగులకు జీతముపై సెలవుదినాలుగా పరిగణిస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వంవేరొక ప్రకటన జారీచేసింది.

కర్ఫ్యూ వలన ఈ రెండు రోజులలో ప్రభుత్వ ప్రయివేటు రంగాలలోని ఉద్యోగులు కార్యాలయాలకు హాజరు కాలేకపోయారు. ప్రయివేటు రంగంలోని యజమానులు కూడా ఇదే రకమైన చర్యలను గైకొనగలరని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

గంగనుంచి కావేరికి కాల్వ

గ్రాండ్ కెనాల్ పథకంపై ఇరిగేషన్ మంత్రి శాఖ యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : ఉత్తరాదిన 'గంగానదిని దక్షిణాది నదులతో కలిపే ఒక 'ప్రధాన కాల్వను (గ్రాండ్ కెనాల్, త్రవ్వవలసిన ఇరిగేషన్ మంత్రిత్వశాఖ పరిశీలన చేస్తున్నది.

ఈ ప్రాజెక్టు పని చాలా క్లిష్టమైనదని, అత్యంత వ్యయప్రయాసలు కలిగినా భావించబడుతున్నది. దాదాపుదిలో గంగానదిని కలిపితే ఎక్కువైన జలాలను కలపివేయటానికి వీలు ఉంటుందని, రాజస్థాన్ ఎడారులకి జలాల సరఫరా సాధ్యపడుతుందని భావిస్తున్నారు.

గంగానదికి పాట్నా దగ్గరనుంచి మెట్టూరు అనకట్టు దాకా ఒక కాల్వను త్రవ్వడంద్వారా కట్టగలితే అది దేశంలోని అనేక నదుల పరీవాహ ప్రాంతాలగుండా పోవుచు ఉంటుంది. సోన్, నర్మదా, గోదావరి, కృష్ణా నదీ లోయలగుండా ఈ కాల్వ పోవాలి. ఇంకా చిన్న నదులైన పాలార్, పెన్నార్ మున్నగువాటిని కూడా ఇది కలుపుతుంది. ఈ తరహా కాల్వకు త్రోవలో చాలా ఆనకట్టలు, బ్యారేజీలు కట్టవలసి ఉంటుంది. 2000 మైళ్ల పొడవైన కాల్వలను ఒకదానితో ఒకటి సంబంధాలు ఉండే రీతిన కలుపుకుంటూ రావాలి. ఇది చాలా ధనంతోకూడుకున్నదని.

నిజలింగప్పతో కామరాజ్, ఘోష్‌ల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 17: శ్రీ కామరాజ్, శ్రీ అతుల్యఘోష్‌లు నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకున్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీ చవాన్ పలువురు ఎం.పి.లు కూడా ఆయనను కలుసుకున్నారు. బయట వేచివున్న విలేకరులతో మాట్లాడడానికి శ్రీ నిజలింగప్ప తిరస్కరించారు.

భారతదేశ రక్షణ రంగం సన్నద్ధత

స్వరణ్‌సింగ్ పుకారుదాటన: రక్షణ ప్రణాళిక అమలుపై వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17: భారత రక్షణ కృషిని మరింత గట్టిగా కొనసాగించగలమని రక్షణమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆకాశవాణిలో ప్రసంగిస్తూ చెప్పారు.

దేశ ఆర్థికాభివృద్ధి ప్రణాళికతోపాటు 1969—74 సంవత్సరాలలో అమలు పరచే కొత్త రక్షణ ప్రణాళికను రూపొందించామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళిక క్రింద సైనిక బలాలు, వైమానిక బలాల సంఖ్యను ఇప్పుడు నున్నటానే నిర్వహిస్తూ అత్యాధునికమైన ఆయుధాలను ఈ రెండు విభాగాలకు అందజేయడం జరుగుతుందని, నౌకాదళం కూడా గణనీయంగా పటిష్ఠం కావించబడి యుద్ధ నౌకల ఉత్పత్తిని పెంచడం, ఆధునిక ఆయుధాలను సమకూర్చడం జరుగుతుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు.

సైనికులు, సైన్యాధికారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వానికితెలుసునని, వారి సర్వీసు పరిస్థితులను మెరుగుపరచడానికి అనేక చర్యలు గైకొనబడుతున్నవని ఆయన చెప్పారు. రక్షణసిబ్బందిని ఆయన ఆలింగనిస్తూ, ఈ నాడు మన రక్షణ బలాలు దేశ భద్రతకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనగల స్థితిలో కలవని అన్నారు.

దేశ రక్షణకు అధిక మొత్తాలను ఖర్చు పెట్టవలసి వున్నదని, కాని దేశ భద్రతకు గల ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ ఖర్చు ఎక్కువేమీ కాదని గత యేడాదిలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకొనడం ద్వారా నాగభూమిలో విద్రోహుల కార్యకలాపాలను అరికట్టగలిగారని, తద్వారా మన దేశ వ్యవహారాలలో నైనా జోక్యాన్ని భంగం చేయగలిగారని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

"మన సైనికదళాల సంఖ్య 825 వేలు. ఈ దళాలకు అత్యాధునికమైన ఆయుధాలు సమకూర్చబడుతున్నాయి. విమానదళానికి ఆధునిక యుద్ధ విమానాలు అందజేయబడుతున్నవి. నౌకా దళానికి జలాంతర్గాములు, విమాన వాహక నౌకలు అధికంగా సమకూర్చబడుతున్నవి.

విమానదళానికి రాడార్ పరికరాలు అత్యధికంగా అందజేయబడుతున్నవి. రక్షణ పరికరాల ఉత్పత్తి గణనీయంగా పెంచబడింది. ఆధునిక ఆయుధాల ఉత్పత్తి కూడా పెంచబడుతున్నది. రక్షణ పథకంలోని కార్యక్రమాలు ప్రతివీటా పునఃపరిశీలించి సవరించడం జరుగుతుంది" అని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

—-o:o—-

బీహార్‌లో సంఘటన

మోంఘిర్, (బీహార్), ఆగస్టు 17:— మోంఘిర్ సమీపంలోని హర్వాన్ గ్రామ సమీపంలో వరదలతో పరవళ్లు త్రొక్కుతున్న గంగానదిలో అతి భయంకరమైన పడవ ప్రమాదం సంభవించి స్త్రీలు, పిల్లలు సహా సుమారు 151 మంది మునిగి పోయినట్లు తెలియ వచ్చింది.

నిన్న ఎంతటి వారికయినా దొరకనిది, నేడు అందరికీ అంతటా దొరుకుతోంది. ఈ రోజుల్లో జలుబుభారం తొందరగా పోడానికి విక్స్ వేపొరబ్ రాస్తున్నారు.

విక్స్ వేపొరబ్ ముక్కుదిబ్బడను పోగొడుతుంది. తేలిగా ఊపిరి తీసుకోనిస్తుంది. జలుబు భారం తీర్చి హాయినిస్తుంది.

విక్స్ వేపొరబ్ లో గొప్పగుణం: జలుబు బాధపెట్టే, ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయచ్చు. ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి జలుబు బాధలేరకుండా ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:

1.
బయట-చర్మం మీద

2.
లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.
2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చిన ప్రతిసారీ ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువును తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.

విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

పోలింగ్ విశేషాలు

పార్లమెంటు భవనానికి వచ్చి ముందుగా వోటువేసిన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, మాజీ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వున్నారు.

శ్రీ వి. వి. గిరికి అనుకూలంగా ప్రచారం చేస్తున్న కొందరు సభ్యులతో ఆమె మాట్లాడుతూ, "నే చెప్పడమా నా అంతరాత్మ చెప్పినట్టుగానే వ్యవహరిస్తూ వచ్చాను. ఇకముందు కూడా అలాగే వ్యవహరిస్తాను" అన్నారు.

శ్రీ గిరి తరపున ప్రచారం చేస్తున్న శ్రీ కె. ఎం. బిస్వాస్, వోటు చేయడానికి వెడుతున్న ప్రధానిని చూచి "దయచేసి అంతరాత్మ ప్రబోధం ప్రకారం వోటు చేయండి. సక్రమమైనది చేయండి" అనగా శ్రీమతి ఇందిరా గాంధి నవ్వి సమాధానం చెప్పారు.

* * *

ఢిల్లీలో దాదాపు మూటికి మూరు వోట్లు పోలు అయినాయి. మొత్తం 720 మందిలోను 718 మంది వోటు చేశారు. మిగిలిన ఇద్దరు అస్వస్థతతో వున్నందున వోటు చేయలేదు. అందులో ఒకరు ఆంధ్ర పార్లమెంటు సభ్యులు శ్రీ అంజనవు ఒకరు. అస్వస్థులుగా వున్న రాజ్యసభసభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మధ్యాహ్నం వచ్చి వోటు చేశారు. ఢిల్లీలో మొదటి వోటు చేసింది కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రాంధన్. చివరి వోటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రాది.

* * *

మధ్యప్రదేశ్ శాసనసభకు చెందిన 14 మంది సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో వోటు చేయలేకపోయినట్టు భోపాల్ వార్త. అధిక వర్షాలు, వరదవల్ల రాపోకలు బంద్‌అయి, వీరు భోపాల్‌కు సకాలంలో చేరుకోలేకపోయారు. వీరిలో ఆరుగురు జనసంఘం సభ్యులు, నలుగురు కాంగ్రెస్ సభ్యులు, ఇతర పార్టీల వారు నలుగురు వున్నారు.

* * *

జమ్మూ—కాశ్మీర్ కాంగ్రెస్ శాసనసభా పక్షంలోని 20 మంది సభ్యులు శ్రీ గిరికి వోటు చేయాలనే పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి శ్రీ సంజీవరెడ్డికి వోటు చేయాలని తీర్మానించుకున్నారనే వార్తలను ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ఖండించారు.

* * *

కాశ్మీర్‌లో పోలింగ్ స్టేషన్‌వద్ద కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి పోలింగ్ ఏజెంట్లు లేరట. కానీ ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు,ఇద్దరు ఇండిపెండెంట్లు శ్రీ గిరి గారికి ఏజెంట్లుగా పనిచేసినట్లు శ్రీనగర్ వార్త.

* * *

లక్నోలో ఉపముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠీ, 'శ్రీమతి ఇందిరాగాంధి జిందాబాద్—శ్రీ వి. వి. గిరి జిందాబాద్" అని నినాదాలు చేస్తున్న అనుచరులతో పోలింగ్ స్టేషన్‌కు వచ్చారు. శ్రీ సంజీవరెడ్డి తరపున ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ పి. బి. గుప్తా వచ్చి యులలో ముఖ్యులనుంచి తోసుకుని, శ్రీ త్రిపాఠి ముందుకు వెళ్లి వోటు చేశారు. "సిండికేట్‌ను ధిక్కరించండి. జాతిని రక్షించండి" అని గేట్లవద్ద నిలబడిన గుంపులు నినాదాలు చేశాయి. ముఖ్యమంత్రి శ్రీ పి. బి. గుప్తా అందరికంటే ముందు వచ్చి వోటు చేశారు.

* * *

బొంబాయిలో "కమ్యూనిస్టులు జోరవడుతున్నారు. కాంగ్రెస్‌వారు జాగ్రత్తగా వుండాలని" హెచ్చరించే పోస్టర్లు గోడలమీదకు ఎక్కాయి. అవకాశవాది, కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె. కె. షా రాజీనామా చేయాలని కూడా ఒక పోస్టరుమీద వుంది.

జయపూర్‌లో శ్రీ పృథ్వీసింగ్ పాలీవాల్ అస్వస్థులుగా వున్నందున, ఆయనను మంచం మీద కొందరు మోసుకువచ్చి వోటు చేయించారు. శ్రీ దేవేంద్ర కుమార్ అనే మరొక సభ్యుడు చక్రాలబండిమీద వచ్చి వోటు చేశారు.

* * *

రాజస్థాన్‌లో మెజారిటీ కాంగ్రెస్‌సభ్యులు మాత్రమేకాక, జనసంఘం, స్వతంత్ర, లోకదళ క్రాంతిదళ్ సభ్యులు కూడా తొలి వోట్లు శ్రీ సంజీవరెడ్డికి వేసినట్టు కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు.

* * *

బొంబాయిలో కాంగ్రెస్, సమితి, జనసంఘం సభ్యులు వోటు చేయడానికి వచ్చిన వారితో సరససల్లాపాలు, హాస్యోక్తులతో కాలక్షేపం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రాగానే, ఒక కమ్యూనిస్టు సభ్యుడు "వోటింగ్ స్పీచు వుందండి" అనగానే అందరితోపాటు శ్రీ నాయక్ కూడా నవ్వారు. ఒక మంత్రి వోటు చేయడానికి రాగా "అంతరాత్మ ప్రబోధం వినండి" అని ఒక సమితి సభ్యుడు ఆయనను హెచ్చరించాడు.

పరిశ్రమలమంత్రి శ్రీ పాటిల్ "మా అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి విజయం తథ్యం" అనగానే ఆక్కడవున్న జనసంఘం సభ్యుడు "మా జనసంఘం మద్దతునల్లనేకదా" అని హేళన చేశారు. గృహనిర్మాణమంత్రి శ్రీ వైరాతిని చూచి "అంతరాత్మ ప్రబోధం ప్రకారం వోటు చేయుమయ్యా" అని ఒక ప్రతిపక్ష సభ్యుడు సరదా ఇచ్చగా "వోటు వేయడానికి వస్తూ నా అంతరాత్మను మా పార్టీ ఆఫీసులో వదలి వచ్చాను" అని తురుకుగా సమాధానమిచ్చారు.

* * *

పాట్నాలో శ్రీ రామానందతివారీ లేక సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు ఎవ్వరికీ వోటు చేయకుండా ఖాళీవోటును పెట్టెలో వేశారు.

"శ్రీ వి. వి. గిరి నెహ్రూ కుటుంబం అభ్యర్థి. శ్రీ సంజీవరెడ్డి బిర్లాల ప్రతినిధి. అందువల్ల వోటు చేయడానికి నా అంతరాత్మ అంగీకరించలేదు"అని శ్రీయుతుడు తాను వోటు చేయకపోవడానికి కారణాన్ని వివరించారు.

కాంగ్రెస్ వోట్లు అధికంగా చీలిక

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ గిరి మద్దతుదారులు తమ తమ అభ్యర్థుల విజయం పట్ల విశ్వాసంతో వున్నారు.

200 మంది కాంగ్రెస్ ఎం. పి. లు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఆదేశాన్ని తిరస్కరించి గిరికి అనుకూలంగా వోటు చేశారని ప్రధాన మంత్రి శిబిరంలోని వారు పేర్కొంటున్నారు.

అయితే ఇది అతిశయోక్తి అని 150 మంది కంటే ఎక్కువ మంది కాంగ్రెస్ ఎం. పి. లు గిరికి వోటు చేసి వుండరని సిండికేట్ నాయకులు భావిస్తున్నారు. సుమారు 180 మంది కాంగ్రెస్ సభ్యులు శ్రీ గిరికి వోటువేసి వుండవచ్చునని కొందరు స్వతంత్రులైన పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

మొదటి వోట్ల ఆధారంగా ఎన్నిక కావడానికి తగినన్ని కాంగ్రెస్ వోట్లు శ్రీ గిరి సంపాదించుకొనగలిగారా అన్న విషయాన్ని రాష్ట్రాలనుంచి వచ్చిన వార్తలు స్పష్టంగా సూచించలేక పోతున్నవి.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెస్ పార్టీలో చీలికదారులు శ్రీ గిరి గెలువడానికి తగినంత మంది వుండరు కనుక శ్రీ గిరి గెలవ జాలరని శ్రీ మొరార్జీ, కామరాజ సహా శ్రీ రెడ్డి మద్దతుదారులు భావిస్తున్నారు.

శ్రీ దేశాయ్ పత్రికల వారితో మాట్లాడుతూ, మొదటివోటులో ఎవరూ గెలవ జాలరని, రెండవ వోటులో శ్రీ రెడ్డి గెలుస్తారని అన్నారు.

రెండవ వ

దినఫలం

నూతన వ్యవహారాలకు: ఆగస్టు 18: సోమవారం— సాయంత్రం గం. 3.46 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది. 19 మంగళవారం సాయంత్రం గం. 3.18 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: ఆగస్టు 18: సోమవారం సాయంత్రం గం. 3.46 వరకు తిథి మంచిది తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది కాదు. (ముద్గరయోగం మంచిది కాదు) 19 మంగళవారం— సాయంత్రం గం. 3.18 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం (ధ్రువయోగం మంచిది.)

(వర్జ్యము, దుర్ముహూర్తము గమనించవలెను.)

జన్మదినఫలం: ఆగస్టు 18— ఈ సంవత్సరం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయి. కాని సంవత్సరాంతానికి చికాకులు ఏర్పడతాయి. ప్రజాజీవితానికి దోహదం ఒక విధంగా డబ్బు చేతికి రాకపోవడం సంవత్సరం ఆరంభంలో మీ తాపత్రయపడ్డవారు సోమరులు. ఉద్యోగంలో గౌరవ ప్రతిపత్తులు బాగా ఉంటాయి. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

18_8_1969 సోమవారం

శ సం. 1891 శ్రావణమాసం—27

మేషం

ఖర్చుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. వృత్తిలో శ్రమ మీకు అనుకూలత లభించగలదు. ఉద్యోగంలో వాద ప్రతివాదాలు తగవు. నూతన విషయాలను తెల్సుకొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యానైపుణ్యానికి రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది ప్రయాణాలోచనలు చేస్తారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగరూకత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసివస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

వ్యాపారంలో మిత్రుల సహకారం లభిస్తుంది. భారీపెట్టుబడి చేసే వ్యవహారాలు ప్రారంభించడానికి యిది సమయం కాదు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. పునర్వసు నక్షత్ర జాతకులు జాగరూకత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

వ్యాపారంలో ప్రయోజనం గల మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలనువింటారు. పుబ్బ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కన్య

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. చిత్తా నక్షత్ర జాతకులు మాత్రం జాగరూకత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా ప్రయోజనం ఉండదు. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

వృశ్చికం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఉదయం పూర్తి చేయడం మంచిది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. అనూరాధ నక్షత్ర జాతకులు జాగరూకత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణ అనుభవమగలదు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగరూకత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

విద్యానైపుణ్యానికి రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో అనుకూలమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలోచనలుచేస్తారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

ఏ వ్యవహారంలోను సాహసించడానికి వీలులేని సమయం. ఉద్యోగంలో యెవరినీ విశ్వసించగా నమ్మడం తగదు. ఆరోగ్యం బాగుండదు. అధిక వ్యయం జరుగుతుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

మీనం

భాగస్వాములతో కలసి చేసేవ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదావేయడం మంచిది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగరూకత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

అస్తులు ప్రాణాలు కోల్పోయిన వారికి శాసనసభ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: గత తొమ్మిది మాసాలుగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆందోళన సందర్భంలో ప్రాణాలు ఆస్తులు కోల్పోయిన వారికి రాష్ట్ర శాసనసభవారు నిన్న సంతాపాన్ని వారి కుటుంబాలకు సానుభూతిని వెల్లడిస్తూ తీర్మానించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులందరు మవునంగా రెండు నిముషాలపాటు నిలబడి ప్రార్థన చేశారు.

సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.



రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నరు శ్రీ ఖండూభాయి దేశాయి. వేదికపై ఆ సుల్తాన్ పూర్ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసన మండలి అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి

రాష్ట్రసమగ్ర పరిరక్షణద్వారా సంపూర్ణ వికాసానికి కృషి

రాష్ట్రశాసనసభలను ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: ఏ ప్రాంతం వారయినప్పటికి మన ప్రజల శ్రేయస్సు మన రాష్ట్ర వ్యవస్థ యొక్క పురోభివృద్ధి పైనే సర్వదా ఆధారపడి ఉంటుందని రాష్ట్ర సమైక్యతను, సమగ్రతను పరిరక్షించుకొన్నప్పుడు మాత్రమే రాష్ట్ర సంపూర్ణ వికాసానికి దోహదం చేకూరుతుందనే విషయంలో గౌరవ సభ్యులు ఏకీభవించగలరని నమ్ముతున్నాను.

అందుచేత మహోన్నతమైన తెలుగు సంస్కృతి వారసత్వ సంపదకు ఉమ్మడిగా వారసులయిన గౌరవ సభ్యులందరు రాష్ట్ర మంతటా మైత్రి సుహృద్భావాలను తిరిగి నెలకొల్పడం తమ ప్రధాన కర్తవ్యంగా భావించుకోవాలని కోరుతున్నాను అని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఉభయ శాసన సభసమావేశాన్నిగురువారంమధ్యాహ్నం ప్రారంభిస్తూ హెచ్చరించారు.

గవర్నరు ప్రసంగం పాఠం ఇది: గత పర్యాయం మనం కలుసుకున్న తరువాత సంభవించిన అతి విషాదకరమైన సంఘటనలను మన రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ అస్తవ్యయాన్ని స్మరణకు తెచ్చుకుంటూ శాసన మండలి ఉభయ సభల సమావేశంలోను ప్రసంగాన్ని మిక్కిలి విచారంతో ప్రారంభిస్తున్నారు. మహాత్ముని ఆదర్శాలు అనేకం మూర్తీభవించిన డాక్టర్ జాకిర్ హుసేన్ నాయకత్వాన్ని, మార్గదర్శకత్వాన్ని మనం గాంధి శత జయంతి సంవత్సరంలోనే కోల్పోవడం మన దురదృష్టం. మన రాజధాని నగర "సమిష్టి సంస్కృతి" గర్వకారణంగా భావించుకొంటున్న మనకు డాక్టర్ జాకిర్ హుస్సేన్ నిర్యాణం మరింత బాధకరమైనది. ఇందుకు కారణం ఆయన మహా నగరంలో జన్మించటం మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వం ఈ సమిష్టి సంస్కృతికి, అత్యుత్తమ దోహదకరణగా భాసిల్లుతున్నది.

తెలంగాణా ప్రజల న్యాయమైన హక్కులు కాపాడేందుకు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉన్నది. అయినప్పటికి కొన్నివర్గాల వారు తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కోరుతూ ఆందోళన సాగిస్తున్నారు.

ఈ ఆందోళన తరచు హింసాత్మక రూపం కూడా వహించింది. తత్ఫలితంగా ప్రాణనష్టం ప్రభుత్వ ప్రయివేటు ఆస్తులనష్టం సంభవించింది. తరచు బంద్‌ల కారణంగా పారిశ్రామిక వాణిజ్య సంస్థలు ఇబ్బందికి గురయినాయి. విద్యా సంస్థలను చాలాలంగా మూసి ఉంచడంతో విద్యార్థిలోకం బాగానష్టపడడం జరిగింది. ప్రభుత్వోద్యోగులలో కొన్ని వర్గాల వారు ఆందోళనలో పాల్గొనడంవలన ప్రభుత్వం పరిపాలన దెబ్బ తిన్నది. ఆ ఉద్యోగులు ప్రస్తుతం పనిలో తిరిగి ప్రవేశించారు. వారి క్రమశిక్షణా రాహిత్యం పట్ల ప్రభుత్వం ఉదార దృక్పథం ఏహించినప్పటికి ప్రభుత్వోద్యోగులు రాజకీయ ఉద్యమాలలో పాల్గొనడం మిక్కిలి విచారకరం కాగలదు.

ఈ ఆందోళనల మూలంగా శాంతి భద్రతలకు సవాటిల్లే ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి గాను ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవలసి వచ్చింది. కొన్ని సందర్భాలలో పైచ్యాన్ని రప్పించడం కూడా జరిగింది. కొంతమంది అసాంఘికులు గాయపడడం ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఇందుకు ప్రభుత్వం సంతాపం వ్యక్తపరుస్తున్నది. గాయపడిన వారికి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేసింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల పరిస్థితి అదుపులోకి రాగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

ఈ ఆందోళన కారణంగా తెలంగాణా ప్రాంతం ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా జరుగు పగరాలలో పర్తకం పరిశ్రమలు బాగా నష్టపడ్డాయి. పెట్టుబడి పెట్టి పరిశ్రమలను అభివృద్ధి పరచేందుకు ఇటీవల ఏర్పడిన వాతావరణం చెడిపోయింది.

అందుచేత ఈ ఆందోళనకు బాధ్యులయిన వారందరు ఏ ప్రజల శ్రేయస్సు కోసం పోరాడుతున్నామని చెబుతున్నారో ఆ ప్రజల ఉత్తమ శ్రేయస్సుకు వాస్తవంగా తాము పాటు పడుతున్నామా అనే విషయాన్ని గురించి వారు ఆలోచించుకోవలసిన సమయం వచ్చింది.

అయితే రాష్ట్ర శాంతి భద్రతలకు మరింత అధికమైన బెడద నక్సలైటులవల్ల కలిగింది. వారుముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో తమ కార్యక్రమాలను సాగిస్తున్నారు. వారు యిటీవలె తమ కార్యకలాపాలను వరంగల్ ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు కూడా విస్తరింపజేశారు. బలప్రయోగం ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయడమన్నదే వారి ప్రధాన ఆశయం. వారు మారుమూల ప్రదేశాలలో అధికారులను ఎత్తుకుపోతున్నారు. వారి పై దాడి సలుపుతున్నారు. పరిపాలనకు అంతరాయం కలిగిస్తున్నారు. ఈ నక్సలైటులు గ్రామాలపై పడి దాడిచేసి భయోత్పాతాలను కలిగించి దోపిడీలు హత్యలు కూడా కావిస్తున్నారు. పోలీసులు వారితో పెక్కుసార్లు సాయుధ పోరాటాలు జరుపవలసి వచ్చింది. 1948 ఆంధ్రప్రదేశ్ అల్లరులు అణచివేత చట్టం కింద శ్రీకాకుళం జిల్లాలో కొన్ని ప్రదేశాలను అల్లరులు జరుగుతున్న ప్రదేశాలుగా ప్రకటించడం జరిగింది. ఈ దాడులకు గురయిన అన్ని ప్రాంతాలలోను పోలీసు ఏర్పాట్లు తీవ్రతరం చేయబడినాయి. నక్సలైటుల కార్యకలాపాలను నానాటికి అణచివేయడం జరుగుతున్నది.

డాక్టర్ జాకిర్ హుస్సేన్‌వంటి మహా వ్యక్తిని ప్రసాదించిన యీ నగరమందు గాంధి శతజయంతి జరుపుకుంటున్న యీ సంవత్సరంలోనే సంకుచిత ప్రాంతీయతత్వం పరస్పర ద్వేషభావం ఉద్రేకపూరితంగా ప్రచారం కావడం తత్ఫలితంగా వలుతావులో హింసాకాండ కొనసాగడం విచారకరం. ఒకే భాష ఒకే సంస్కృతి కలిగి ఉండి శతాబ్దాలపాటు సాగిన ఎడబాటు తరువాత ఏక రాష్ట్రంగా ఏర్పడిన ప్రజలమధ్య సంఘర్షణ చెలరేగడం మరింత విచారకరం.

తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు చేసుకున్న పెద్దమనుషుల ఒప్పందంలో సంకల్పించిన తెలంగాణా రక్షణలను అమలు జరుపడానికి సర్వదా ఉత్సుకత చూపుతున్న సంగతి గౌరవ సభ్యులకు తెలిసినదే. నివాస నిబంధనలను మరో అయిదు సంవత్సరాలపాటు పొడిగించవలసిందిగా ప్రభుత్వం సిఫారసు చేసిందని మహామహిమ గవర్నరు తెలియజేశారు. ప్రణాళికా కాలంలో జమకూడిన మిగులు నిధులను నాలుగవ ప్రణాళికలో తెలంగాణా ప్రాంతమందు ప్రత్యేకాభివృద్ధి పథకాల కోసం సమకూర్చడానికి ప్రభుత్వం పూనుకున్నదని కూడా క్రిందటిసారి నేను ప్రసంగించినప్పుడు తెలియజేశాను.

తెలంగాణాప్రాంత ప్రజల భయసందేహాలను పోగొట్టే ఉద్దేశ్యంతో 1969 జనవరి 19 వ తేదీన అఖిలపక్ష సమావేశం జరిపి ఆ ప్రజల కష్టనిష్ఠురాలు తొలగించడానికి కొన్ని కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. వాటిని అమలుపరచడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకున్నది. కాని 1959 ప్రభుత్వోద్యోగుల (నివాస అర్హత) నియమావళి తెల్లవారదని సుప్రీంకోర్టు తీర్పుచెప్పినందువల్ల ఉద్యోగావకాశాలకు సంబంధించిన నిబంధన విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడినాయి. అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఉద్యోగావకాశాల స్థాయిని రాపాడి నిమిత్తం వివిధ శాఖలకు చెందిన రెండు వేలకుపైగా అదనపు ఉద్యోగాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వెంటనే పూనుకుంది.

ఈ పదవులను ఇప్పుడున్న ఖాళీలలో భర్తీచేయడానికిగాను రెండు వేలకుపైబడి భర్తీలను ఈ సంవత్సరం నిమిత్తం నిర్మాణాత్మకమైన చర్యలను రూపొందించే ఉద్దేశ్యంతోను, తెలంగాణా ప్రాంతంలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు తక్షణ మార్గాలను దీర్ఘకాలిక మార్గాలను రూపొందించే ఆశయానికి దోహదం చేయగల ఆదర్శతను ఆంధ్రప్రదేశ్ సమైక్యతను సమగ్రతను కాపాడి పటిష్ఠం చేయవలసిన అవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు జరుపబడినాయి. ఈ ఆశయసిద్ధి కోసం తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి పరచడానికి ఈ ప్రాంతం ప్రజలకు ప్రభుత్వం ఉద్యోగాల విషయంలో సముచితమైన రాజ్యాంగ రక్షణలు రూపొందించడానికి తెలంగాణాకు వర్తించే మిగులు నిధులను నిర్ణయించడానికి సంబంధించి ప్రధాని అష్టసూత్ర కార్యక్రమం ఒక దానిని ప్రకటించారు. తదనుగుణంగా ఉద్యోగాల విషయంలో రాజ్యాంగ రక్షణల సమకూర్చడం గురించి పరిశీలించేందుకు న్యాయవేత్తల సంఘాన్ని మిగులు నిధులనిర్ణయించేందుకుఉన్నత అధికారసంఘాన్ని భారత ప్రభుత్వం నియమించింది. న్యాయవేత్తల సంఘం నివేదికను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మిగులు నిధుల సంఘం ఈ నెలాఖరులోగా నివేదికను సమర్పించగలదని ఆశించబడుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉన్నతాధికారాలు గల తెలంగాణా అభివృద్ధి సంస్థాన్ని నియమించింది. ఈ సంస్థానికి ముఖ్యమంత్రి అధ్యక్షులుగాను, పరిపాలనా సంఘ సభ్యులు ఒకరు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రులు తెలంగాణా ప్రాంతీయ సంఘ అధ్యక్షులు సభ్యులుగాను ఉంటారు. ఈ సంఘం నెలకొకసారి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో తెలంగాణా అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక సమస్యలు పరిశీలించబడినాయి. తెలంగాణా ప్రాంతం విషయంలో ప్రస్తుత సంవత్సరానికి ప్రణాళికకు తుది రూపం యీయడం కూడా జరిగింది. ఈ ప్రణాళిక ప్రకారం తెలంగాణా ప్రాంతంలో రూ. 39.14 కోట్లు కాగలదు. ఈ మొత్తంలో ప్రత్యేకాభివృద్ధి పథకాలకు సంబంధించిన రూ. 9 కోట్లు కూడా చేరి ఉంది. కాగా రాష్ట్రం అంతటికి సంబంధించిన మొత్తం వినియోగం రూ. 87.5కోట్లు. ప్రధాన మంత్రి అష్టసూత్ర కార్యక్రమంలో ఉద్దేశించిన ప్రకారం ప్రభుత్వం అధికార స్థాయిలో ప్రణాళిక అమలు సంఘం ఒక దానిని కూడా ఏర్పాటు చేసింది. ఈ సంఘానికి ప్రణాళికా సంఘం సలహాదారు అధ్యక్షులుగా ఉంటారు. ఇందులో కేంద్ర ఆర్థిక దేశవ్యవహారాల మంత్రాంగ శాఖల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ప్రణాళిక అమలు జరిగే పద్ధతిని గురించి సవివరంగా నియంత్రాణికమైన సమీక్ష జరుపడం ఈ సంఘం ఆశయం. రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ చట్టంలోని నిబంధనల సమంజసంగా సర్వీసులను ఏకీకృతం చేసే విషయమై ఉద్యోగుల కష్టనిష్ఠురాలను తొలగించే ఉద్దేశ్యంతో వారి విన్నపాలను పరిశీలించేందుకు ఆ చట్టం కింద ఏర్పాటు చేయబడిన కేంద్ర, రాష్ట్ర సలహా సంఘం, ప్రత్యేక సమావేశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంఘం చేసిన సిఫారసులపై భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలుపరచడానికి సత్వరమైన చర్య తీసుకుంటున్నది.

ఒక వైపు తెలంగాణా ఆందోళనలోను మరొక వైపు నక్సలైటుల కార్యకలాపాలలో నిరంతరం మన పోలీసు దళం అత్యంత శ్రమ ప్రయాసలకోర్చి పని చేస్తున్నది. ఈ అసాధారణ పరిస్థితులలో పోలీసుఅధికారులు సిబ్బందితమ విధి నిర్వహణలో ప్రదర్శించిన శ్రద్ధాసక్తులు ప్రభుత్వం ఎంతగానో కొనియాడుతున్నది.

గత సంవత్సరం తీవ్రమైన అనావృష్టి వల్ల కలిగిన పరిస్థితులనుండి రాష్ట్రం పూర్తిగా తేరుకొనక ముందే 1969 లో సంభవించిన వెను తుఫాను మున్నెన్నడూ లేనంత తీవ్రరూపంలో గుంటూరు, కృష్ణా ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలలోపెక్కు ప్రాంతాలను వీధవ్రం చేసింది. ఈ వీధవ్రానికి రెండు వేల మించి గ్రామాలు 50 లక్షలకు మించి జనాభా గురయారు. దాదాపు 800 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 2 లక్షల పశువులు చనిపోయాయి. రవాణాలు రెండు లక్షల ఇళ్లు కూలిపోవడమో దెబ్బతినడమో జరిగింది. అయిదు లక్షల ఎకరాలకు పైగా పరిపంట పూర్తిగా నష్టం కావడమో, తీవ్రంగా దెబ్బతినడమో జరిగింది. కృష్ణా డెల్టాలో నీటి సరుదల సౌకర్యాలు, పెక్కు పెద్ద నీటిచెర్వులు విశేషంగా దెబ్బతిన్నాయి.

ఇతరమైన వాటితోబాటు పునరావాసం నిమిత్తం తోడ్పడేందుకుగాను దెబ్బతిన్న ఇండ్ల యజమానులకు నగదు గ్రాంటులు యివ్వడం, భవన నిర్మాణ సామగ్రి, అందజేయడం, ఔత్తవారు చేతవనివారు, పశువుల కాపరులు ముప్పుగురవారికి నగదు రూపంలోను మిగతా రూపంలోను సహాయం అందజేయడం ద్వారా ప్రభుత్వం ఒక సమగ్రమైన పునరావాస కార్యక్రమాన్ని మంజూరు చేసింది. ఖరీఫ్ పంటకు నీరు సరఫరా చేయగలిగేందుకు వీలుగా దెబ్బతిన్న నీటి సరుదల నిర్మాణాలకు అత్యవసర ప్రాతిపదికపై మరమ్మతులు చేపట్టబడ్డాయి. సుమారు రు. 16 కోట్లు ఖర్చుతో ఈ సహాయ కార్యక్రమాలు మరమ్మతు పనులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయంతో చేపట్టడం జరుగుతుంది.

ప్రస్తుత సంవత్సరం డెల్టా ప్రాంతంలో ప్రత్యేక పథకాలను అమలుపరచే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రు.3కోట్ల మేరకు ప్రత్యేక ఋణాన్ని సయితం సమకూర్చుచున్నది. తుఫాను వరదలకు గురయిన ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టే నిమిత్తం ఎంతో ఆదుర్యాతో సకాలంలో సహాయం సమకూర్చినందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

వరద బాధితుల కష్ట నష్టాలను తీర్చడంలో వివిధ ఆధికారేతర సంస్థలు, సహాయ సహకారాలను అంద జేసినందుకు వారికి ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతున్నది. జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు సహాయ కార్యక్రమాలను సత్వరంగాను సమర్థవంతంగాను నిర్వహించినందుకు వారిని కూడా ప్రభుత్వం ఎంతగానో శ్లాఘిస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో వ్యయానికి గాను గత సమావేశంలో వోటు ఆన్‌అకౌంటు తీసుకున్నసంగతి గౌరవ సభ్యులకు విదితమే. 1969—70 అంతిమ బడ్జెట్ ఈ సమావేశంలో సమర్పించడం జరుగుతుంది.

ఇతర విషయాలతో బాటు దిగువ తెలిపిన వాటిలో సహా వివిధ శాసనాలను మీరు ఈ సమావేశంలో పరిశీలించగలరు.

(1) 1969 పోలీసు (రాజ్య వ్యతిరేక ప్రేరేపణ) ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లు.

(2) 1968 ఆంధ్రప్రదేశ్ పట్టణముల పేటల బిల్లు.

(3) 1968 ఆంధ్రప్రదేశ్ హోంగార్డు బిల్లు.

(4) 1968 ఆంధ్రప్రదేశ్ జాడంబిల్లు

(5) 1969 ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థల (అధిగ్రహణం), విస్తరణ సవరణ బిల్లు

(6) 1894 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) యాజమాన్యపు పోస్టిట్ల గ్రామ సర్వీసు చట్టమును 1895 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతపు) పంశాగత గ్రామోద్యోగుల చట్టమును మరికొన్ని ఇతర శాసనాలను రద్దు పరచుట చేసిన 1969 లోని 1వ ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్ స్థానే ప్రవేశ పెట్టే బిల్లు.

(7) 1959 ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టమును సవరించు 1969 లోని 3వ ఆంధ్ర ప్రదేశ్ ఆర్డినెన్సు స్థానే ప్రవేశ పెట్టు బిల్లు.

(8) 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టమును సవరించు 1969 లోని 2వ ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు స్థానే ప్రవేశ పెట్టు బిల్లు.

'ప్రభుత్వ దివాలాకోరు విధానాలకు ప్రతిబింబం'

గవర్నర్ ప్రసంగంపై వ్యాఖ్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరు విధానాలకు, తెలంగాణా సమస్య పరిష్కారం పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి గవర్నర్ ప్రసంగం ప్రతిబింబమని ప్రతిపక్ష నాయకులు వ్యాఖ్యానించారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును గురించిన ప్రస్తావన ఏమీ లేకపోవడం విచారకరమని డాక్టర్ టి.ఎన్. మూర్తి (పి. డి. పి.) అన్నారు.

రాష్ట్రంలోని ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఈ ప్రసంగం ప్రతిబింబిస్తున్నదని శ్రీ వానిలా గోపాలకృష్ణయ్య అన్నారు ప్రభుత్వ దివాలాకోరుతనంకూడా ఈ ప్రసంగం ద్వారా తేటతెల్లమవుతున్నదని శ్రీ వానిలా చెప్పారు.

గవర్నర్ ప్రసంగం చాలా నిష్ప్రయోజనంగా వున్నదని శాసనసభలో మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు అన్నారు. నిరుద్యోగ సమస్యపరిష్కారం కోసం గాని, బంజరు భూములనుంచి భూస్వాములు పేద ప్రజాసీకాన్ని బలవంతంగా గెంటివేయడాన్ని నివారించడానికి గాని ఈ ప్రసంగంలో వ్యక్తంగా పేర్కొనక పోవడం విచారకరమని ఆయన చెప్పారు.

ప్రస్తుతం అల్లర్లవలన రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని ప్రజలు వెల్లడించిన కోరికను మన్నించకపోవడం శోచనీయమని శాసనమండలి సభ్యుడు శ్రీ మక్కువ్ మొహిద్దీన్ అన్నారు.

గవర్నర్ ప్రసంగం విషాద భూయిష్టంగా వున్నదని శ్రీ బెజవాడ పాపిరెడ్డి (పి. డి. పి.) అన్నారు.

ప్రసంగం ప్రజాస్వామ్య వ్యతిరేకంగాను, ప్రజా విరుద్ధంగాను వున్నదని అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు నండూరి ప్రసాదరావు, చీమిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు

ప్రభుత్వ దమన నీతి విధానాలే ప్రత్యేక ప్రాంతీయ భావాలను పొది చేస్తున్నదని కూడ వీరు అన్నారు. హరిజనులకు రక్షణ లేకుండా వున్నదని చెప్పారు.

1936 నుంచి ఏ గవర్నర్ కూడా ఇంత వరకు ఇటువంటి చిత్త శుద్ధి లేని ప్రసంగం చేయలేదని శ్రీ రత్నపల్లి పతి (డి. ఎస్. అన్నారు.

"పొదుపు అవసరమైన రోజులలో మంత్రి వర్గాన్ని విస్తరించడం శోచనీయమని, అంత దివాలాకోరు వ్యవహారంగా వున్నదని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. గవర్నర్ తమ ప్రసంగాన్ని పాంతం నదివి వుండవలసిందని జనసంఘ నాయకుడు శ్రీ అన్నదాత మాధవరావుగవర్నర్ ప్రసంగం పై వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

నిరాశ, నిస్పృహలతో గవర్నర్ ప్రసంగం నిండి కృతమై వున్నదని ఆర్థిక విధానాల సంక్షణలోగాని, రాష్ట్రంలోని పరిస్థితి గూర్చి గాని, తృప్తికరమైన విధానమేదీ అందులో తెలుపలేదని, రాష్ట్ర పరిస్థితినిపరిగా అవగాహన చేసుకొన్నట్టు కనిపించలేదని శ్రీమాదన్ రావు అన్నారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎస్. ఎల్. పి.) ప్రస్తుత సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారాన్ని ప్రసంగంలో ఏమీ చూపలేదని, ఇది తెలంగాణా సంఘటనా క్రోడీకరణ నివేదికగా మాత్రమే వున్నదని అన్నారు.

జాకిర్‌హుస్సేన్‌కు శాసనసభ జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16: కీర్తిశేషులు డాక్టర్ జాకీర్ హుస్సేన్ మృతికి ఆంధ్రప్రదేశ్ శాసన సభవారు సంతాపాన్ని వెల్లడిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, రాష్ట్రపతిగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రతిభను ప్రస్తుతించారు. ఉత్తమ విద్యావేత్తగా, అద్వితీయ దేశభక్తునిగా, ఉత్తమ మానవతావాదిగా, వారి గుణగణాలను ముఖ్యమంత్రి ఉగ్గడించారు. ప్రతిపదికి విద్యాబోధనలో దేశీయ విద్యనుపిద్యార్థులకు అందించి మహాత్మా గాంధి అస్తనిత్రుడుగా భాసిల్లినారని తెలిపారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ జిజ్ఞాసువని దేశంలోని ఉన్నతమైన పదవిని అధిష్ఠించి దేశ సేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనుభావుడన్నారు.

స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నివ్వుజాతులఎడ డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు ఉండిన అపార అనురాగాన్ని గూర్చి ఉదాహరించారు.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు లౌక

హైదరాబాదులో స్వాతంత్ర్యదినోత్సవ సైనిక కవాతులో వందన స్వీకారంచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి.

వేర్పాటువాదులకు లోపడితే ప్రగతికి ప్రమాదం

స్వాతంత్ర్య దినోత్సవ కవాతు ప్రదర్శన సభలో ముఖ్యమంత్రి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17 :

ప్రజలు వేర్పాటు ధోరణుల వలలో పడిపోయి, దౌర్జన్యాలకు అరాచకాలకు దిగితే దేశం రాధించిన పురోగతి తీవంగా దెబ్బతింటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు.

నిజాం బ్రదాబాద్‌లోని పెరేడ్ మైదానంలో మొన్నజరిగిన కవాతు ప్రదర్శన అనంతరం అనంతాన్ప ప్రజల నుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో దుర్భిక్షం, తెలంగాణ ఆందోళన కొన్ని ప్రాంతాలలో తుఫానువలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

పెరేడ్ మైదానానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వచ్చినప్పుడు ఆయనకు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు స్వాగతం లుచ్చారు.

రాజకీయ అవకాశవాదం ఫలితమే తెలంగాణా ఆందోళన అని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అతిక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నదని ముఖ్యమంత్రి తెలుపూ స్వాతంత్ర్య దినోత్సవంవల్ల కొత్త అవగాహన వివిధ ప్రాంతాలవారు ఇచ్చి పృచ్చుకునే దోరణి అవలంబించటం సాధ్యమై రాష్ట్ర పురోగతికి తోడ్పడగలదని తాము భావిస్తున్నట్లు అన్నారు.

కవాతు ప్రదర్శనను నేత్రపర్వంగా నిర్వహించినందుకు సైన్యాన్ని యితర సర్వీసులను ముఖ్యమంత్రి అభినందిస్తూ వీరు ప్రదర్శించిన క్రమశిక్షణ యువకులకు ఆదర్శప్రాయం కావాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడినపోలీసులు ఇతరశాఖలను ఆయన అభినందిస్తూ తుఫాను బాధితులకు సహాయం చేసినందుకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

రాగల సంవత్సరం ఎంతో అశాజనకంగా వున్నదని ముఖ్యమంత్రి అంటూ ముఖ్యంగా సాధారణ మానవుడి పురోగతికి ఎంతో అవకాశం వుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగం మధ్యలో సర్దార్జీ నెహ్రూ చెప్పిన యీ క్రిందిమాటలను ఉటంకించారు : "ఇది చిల్లర విమర్శలకు, వినాశకర విమర్శలకు సమయంకాదు ఇతరులను నిందించవలసిన సమయంకాదు. మన పిల్లలు సుఖంగా వుండగల భారతదేశనిర్మాణానికి మనం కృషిచేయాలి" స్వర్గీయ నెహ్రూ మాటలు యిప్పుడు ఎంతో నిజమని ఋజువు అవుతున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఇరవై రెండు సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం సంపాదించినప్పుడు మనం కలలుగన్న భారతదేశ నిర్మాణానికి తూతూమాలాడాము. దీనిని సాధించాలంటే భారతదేశంలోని వివిధ వర్గాలు సమైక్యంగా పనిచేయవలసి వున్నది అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఈ సమయంలో వేర్పాటు ధోరణుల వలలో పడిపోకుండా ప్రజలు దివ్యజ్ఞానానికీ, అరాచకానికీ దిగితే దేశ పురోగతి నాశనంకాకతప్పదు. నిర్మాణం, కొత్తలక్ష్యాల సాధన, సామాన్య మానవుని శ్రేయస్సుకుకృషి యిదే యీనాడు అత్యవసరం. ప్రపంచంలో అన్ని వెనుకబడిన దేశాలు యీవిధమైన కృషిని చేస్తున్నాయి. మన రాష్ట్రానికి యిదే లక్ష్యాలుగా వుండాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇటీవల తలెత్తిన దురవగాహనను తొలగించుకొనాలని ముఖ్యమంత్రి గట్టిగా విజ్ఞప్తి చేశారు. ప్రగతిసాధనకై ఆంధ్రప్రదేశ్ ప్రజలు సమైక్యంగా నిలబడాలి. శాంతిసాధనకు తెలంగాణా ప్రజలు కృషిచేసి పురోగతితో వెనుకబడకుండా వుండాలని తాము గట్టిగా కోరుతున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ బ్రహ్మానందరెడ్డి కవాతుదళాన్ని పరిశీలించి, వందనంస్వీకరించారు. కవాతుదళానికి కర్నల్ పి. ఎం. గుప్త నాయకత్వం వహించారు.

పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

రాష్ట్రపతి పోలీసు పతకాలు రాష్ట్రంలోని యీ క్రింది అధికారులకు లభించాయి : సర్వశ్రీ బి. రామచంద్రారెడ్డి డి. ఎస్. పి, సై. అప్పలరాజు ఇన్‌స్పెక్టర్, కె. హనుమంతరావు ఎస్. ఐ, ఇబ్రహీం గోరి ఎస్. ఐ వీరికి ముఖ్యమంత్రి పతకాలను అందజేశారు.

సైన్యంలో గాయపడిన వారికై ఇండియన్ టుబాకో సంస్థ యిచ్చిన మూడు జై జవాన్ దుకాణాలను గూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు.

పాఠశాలల ప్రారంభించకపోతే ఉపాధ్యాయుల తగ్గింపు

ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. హెచ్చరిక : హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వేడుకలు

హైదరాబాదు, ఆగస్టు 17 : ఆందోళన ఫలితంగా తెలంగాణాలోని విద్యాసంస్థలుమూసి ఉంచితే నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు తరలించి ఉపాధ్యాయులను ప్రభుత్వం తగ్గించవలసి ఉంటుందని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు హెచ్చరిక చేశారు.

పరిస్థితులు యీలాగ కొనసాగితే చరిత్ర పునరావృత మవుతుంది. మనం స్వారాజ్యాన్ని కోల్పోవచ్చు అని ఆయన ఆంధ్ర మహిళా సభలో జాతీయ పతాకావిష్కరణ గావిస్తూ పేర్కొన్నారు.

అవకాశవాదులు ప్రజలను ప్రత్యేకించివిద్యార్థులను పెద్దలోప పెట్టించారని శ్రీ నరసింగరావు అన్నారు. విద్యార్థులు ఒక విద్యాసంవత్సరం కోల్పోవడం మాత్రమేగాక మరొక విద్యా సంవత్సరం కోల్పోయే స్థితిలో ఉన్నారన్నారు. హింసాత్మక చర్యలలో పాల్గొనే వారు విద్యార్థులని నిలువదగరన్నారు.

మహాత్మాగాంధి విగ్రహాన్ని కూడా ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. మహిళా సభ పాటశాల కొత్త బ్లాకులకు ప్రారంభోత్సవం గావించారు.

గాంధిజీ శతజయంత్యుత్సవ శీల, మహిళా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మంత్రిణి, అతిదులకు స్వాగతం చెప్పారు.

హైదరాబాద్ అల్వీన్ మెటల్ వర్క్స్

హైదరాబాద్ అల్వీన్ మెటల్ వర్క్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది.

కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్—దక్షిణేట్ శ్రీ బి. ఎస్. దత్తియా జాతీయ పతాకావిష్కరణ జరిపారు. ఆటల పోటీలు జరిగాయి.

స్పోర్ట్స్ కార్యదర్శి శ్రీ జె. ఎస్. చంద్రశేఖర్ వార్షిక నివేదిక చదివారు.

మలక్‌పేటలో

మలక్‌పేటలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బాలల సమ్మేళనం జరిగింది. తెలంగాణా ఆందోళన తరువాత అంత మంది బాలలు, వారి తలిదండ్రులు సహవాసం కావడం యిదే ప్రథమం. బాలల ప్రపంచ జాతీయ మండలి గౌరవ డైరెక్టర్ డాక్టర్ పాల్. డి. సుందర్ జాతీయ పతాకావిష్కరణ గావించి వందన స్వీకారం చేశారు.

దక్షిణ మధ్యరైల్వే

దక్షిణ మధ్యరైల్వే వారు రైల్వే రిక్రియేషన్ ఫిల్మ్‌దానంలో జాతీయ పతాకావిష్కరణ గావించారు. జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ జాతీయ పతాకావిష్కరణ గావించి వందన స్వీకారం చేశారు. రైల్వే సిబ్బంది సుజ్ఞే శింని ప్రసంగించారు.

రైల్వే అన్నులకు నష్టం కలిగించడం ద్వారా కొన్ని అల్లరిమూకలు ముందుకు సాగనీయకుండా వెనుకకు నెట్టుతున్నారన్నారు. వేగంగా రవాణా కొనసాగించడానికి రైల్వే వారు కృషి చేయాలన్నారు.

రాష్ట్రంలో పోలింగ్

ఇవ పిటిత రువాయి

చరణ్‌సింగ్‌ను కోరారు. వారు ఆ ప్రకారంగానే వోటు చేశారు.

గుజరాత్

శాసన సభా కాంగ్రెసు పార్టీలోని హరిజన, ఆదివాసి సభ్యులను లీలచేయడానికి గత కొన్ని రోజులలో జరిగిన ప్రయత్నం దృష్ట్యా కొంత మంది సభ్యులు శ్రీ వి. వి. గిరికి వోటువేసి ఉండవచ్చునని పూహాగానం బయలుదేరింది. అయితే కాంగ్రెసు అధికార పక్షీయులు మాత్రం మొత్తం 101 మంది కాంగ్రెసు వారులు పార్టీ అభ్యర్థికే వోటు చేశారని అంటున్నారు.

శ్రీ దేశముఖ్‌కు మొదటి వోటు, శ్రీ సంజీవరెడ్డికి రెండవ వోటు వేయబడినందని స్వతంత్ర పార్టీ తన సభ్యులను ఆదేశించింది. అయితే ఆ పార్టీకి చెందిన 55 మంది సభ్యులలో కొంత మంది శ్రీ గిరికి రెండవ వోటు వేసినట్లు తెలిసింది.

ఒరిస్సా

రాష్ట్రపతి ఎన్నికలో ఒరిస్సాలో పోలైన మొత్తం 133 వోట్లలోనుమారు 80వోట్లు శ్రీ గిరికి పడ్డట్టు జనకాంగ్రెసు నాయకుడు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ అన్నారు.

తమ పార్టీలో ఎలాంటి చీలిక లేదనీ, శ్రీ సి. డి. దేశముఖ్‌కు వోటుపేసి ప్రయోజనంలేదని పూర్తిగా తెలిసే, తమ పార్టీ సభ్యులు ఆయనకు వోటు చేశారనీ స్వతంత్ర పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బీహార్

బీహార్‌లో శ్రీ వి. వి. గిరికి 170 నుంచి 180 వరకు శాసన సభ్యులు వోటు చేసి ఉంటారని బీహార్ ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ రామానంద్ తివారీ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

అయితే బీహార్ శాసన సభ కాంగ్రెసు నాయకుడు సర్దార్ హరిహర్‌సింగ్ ఇది అలి తయోక్తి అని చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డికి 140 మొదటి ప్రిఫరెన్స్ వోట్లు పడి ఉంటాయని ఇతర పార్టీలలో చీలికలు వచ్చాయనీ శ్రీ హరిహర్‌సింగ్ తెల్పారు.

పశ్చిమ బెంగాల్

పశ్చిమ బెంగాల్‌లో అత్యధిక భాగం వోట్లు శ్రీ వి. వి. గిరికి పడి ఉంటాయని రాష్ట్ర అర్థమంత్రి వ్యవహారాల మంత్రి శ్రీ జతిన్ చక్రవర్తి తెలియజేశారు.

కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రే మాట్లాడుతూ, కాంగ్రెసు సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు స్వేచ్ఛగా వోటు చేశారని చెప్పారు.

కాంగ్రెసు వోట్లు కొన్ని పడిన మాట వాస్తవమేనని, అయితే అవి అనుకున్నంత పెద్దవేనని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు డా. ప్రతాప్ చంద్ర చందర్ తెల్పారు.

మొత్తం 53 మంది కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. లలో కనీసం 33 మంది శ్రీ సంజీవరెడ్డికి వోటు చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అన్నారు.

శాసన సభా కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రే, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి కలకత్తాలో పశ్చిమ బెంగాల్ సంబంధ వోట్లను సూచి చెప్పారు.

మొత్తం 55 మంది కాంగ్రెసు సభ్యులలో సుమారు 40మంది శ్రీ గిరికి వోటు చేశారని శ్రీ రే ప్రకటించారు.

పంజాబ్

పంజాబ్‌లో పోలైన మొత్తం వోట్లలో సుమారు 90 శాతం శ్రీ గిరికి పడ్డాయని రాష్ట్ర అటవీ మంత్రి శ్రీ బల్వంత్ సింగ్ మన్మత్రి ఇక్కడ చెప్పారు.

అకాలీదళ్, కాంగ్రెసు పార్టీలు రెండూ కలిపి మొత్తం 104 స్థానాలలో 86 శాతం ఉన్నాయనీ, అందువల్ల శ్రీ గిరికి సుమారు 90 శాతం వోట్లు పడ్డాయని అనడంలో సందేహం లేదని ఆయన వివరించారు.

కాంగ్రెసు వోట్లలో 85 శాతం నుంచి 90 శాతం వరకు వోట్లు శ్రీ గిరికి పడ్డాయని పంజాబ్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జైల్ సింగ్ అన్నారు.

ఆదర్శప్రాయుండు సర్దార్ లచ్చన్న

పట్టణ బిసభలో రంగా జోహార్లు

(బ్యూరో విలేఖరి)

శ్రీకాకుళం, ఆగస్టు 17 : ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులు సర్దార్ గౌతు లచ్చన్న తమ షష్టిపూర్తి పల్లవాన్ని బాలువారోపి తమ స్థానంలో యూ కెం 14వ ఇరువు నిచ్చారు.

అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగా, ఒరిస్సా అసెంబ్లీ ఉపసభాపతి శ్రీ నంద కిశోర్‌మిశ్రా, ఒరిస్సా స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ పారిమోరజ్, కార్యనిర్వాహక సభ్యులు శ్రీ బి. కె. పరభోసే, యువరాజా, పి. దండపాణి, సిద్ధ కాంగ్రెసువారులు శ్రీ సభి రామకృష్ణారావు, ఎం. మనమూర్తి, జె. కృష్ణమూర్తి, నూకల సత్యనారాయణ, కృష్ణా, గుంటూరు, విశాఖపట్టణం జిల్లాల పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీ పోగేటి వెంకటేశ్వరరావు, ఎం. రామమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ, శాసన సభ్యులు శ్రీ పైడితల్లి, శ్రీ నిమ్మగడ్డ రమణయ్య, శ్రీ కిలపర్తి కృష్ణమూర్తి, శ్రీ తంగి సత్యనారాయణ, శ్రీ సత్యనారాయణ, శ్రీ ఎన్. రాములు, శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ పి. సుందరకాక్కాచార్యులు, ఉప్పాడ రంగబాబు, ఎస్. సీతారామరావు, వి. నరసింహారావు, ఎం.పి. గణపతి, తాలూకా, బ్లాక్‌స్థాయి పార్టీల అధ్యక్షులు, వివిధ సంస్థల ప్రతినిధులు మొత్తం సుమారు 15 వేల మంది యీ ఉత్సవానికి హాజరయ్యారు.

శ్రీ లచ్చన్న తమ సతీమణి శ్రీమతి యశోదాదేవితో కలిసి పూజ, హోమం జరిపారు. ఈ షష్ట్యబ్ది ఉత్సవం శ్రీ లచ్చన్న సోదరులు శ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. బారువా గ్రామానికి చెందిన పలువురు స్త్రీలు, పురుషులు శ్రీ లచ్చన్నకు మొక్కారు. ఉత్సవానికి హాజరైనవారు శ్రీ లచ్చన్నను ఆశీర్వదించారు.

అనంతరం శ్రీ లచ్చన్నను ఆయన గృహం నుంచి సభ జరిగిన సినిమాహాలు వరకు వూరేగింపుతో తీసుకు వెళ్లారు. అక్కడ జరిగిన సభలో వివిధ సంఘాలవారు శ్రీ లచ్చన్నకు స్వాగత పత్రాలను సమర్పించారు.

శ్రీ బంకుపల్లి లక్ష్మణమూర్తి, శ్రీ జె. వి. సుబ్బారావు, బమిడిపాటి సత్యనారాయణ శాస్త్రి, నారాయణదేవ్, పాణిగ్రహి, హరికృష్ణ చౌధరి ఆశీర్వచనాలు చెప్పారు. వీరికి భారీ దోపుతుంను బహూకరించారు.

ఉత్సవ సభకు ఒరిస్సా అసెంబ్లీ సభాపతి శ్రీ నందకిశోర్ మిశ్రా అధ్యక్షత వహిస్తూ, ఆచార్య రంగాతో కలిసి ఒరిస్సా అసెంబ్లీకి స్వతంత్ర పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రీ లచ్చన్న కృషి చేశారనీ, ఇక ముందు జరిగే ఎన్నికలలో అధికవిజయాలను ఆయన సాధించ గలరని విశ్వసిస్తున్నానని అన్నారు. శ్రీ లచ్చన్న మంచి అరవై ఏళ్లపాటు జీవించాలని ఆశీర్వదించారు.

సభను ఆచార్య రంగా ప్రారంభిస్తూ, బారువాలో పేదల గృహాల మధ్య నివసించే నెనుకబడిన వర్గానికి చెందిన ఒక సేద కుటుంబంలో పుట్టిన శ్రీ లచ్చన్న కృషి నిశ్చయంతో ప్రజాసేవకు అంకితులై ప్రజానాయకుడయిన తీరును వివరించి, తమ జిల్లాలోను, ఆంధ్రప్రదేశ్‌లోను చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తలకు మార్గదర్శకులయ్యారన్నారు. నేటికి 60 వేసుకు మారుగా శ్రీ లచ్చన్నకు కనీసం 20 వేలు బహూకరించాలనీ, దీనిని పార్టీ నిధిగా తీసుకున్నారనీ శ్రీ రంగా చెప్పారు. సోవియట్ యూనియన్ రాయబారులు శ్రీ ఎస్. పి. సిరభద్రరావు శ్రీమతి యశోదాదేవికి కెక్కెట్ నుగ్గును బహుమతులకు శ్రీ రంగా కృతజ్ఞత తెలియజేశారు.

సన్మానానికి శ్రీ లచ్చన్న సమాధానమిస్తూ, యీ జిల్లా మూడు సంవత్సరాల పాటు క్షామానికి గురి అయిందనీ, దీనికితోడు మూడు తాలూకాలు తుఫానుకు కూడా గురయ్యాయనీ, ఇంతకన్నా ఎక్కువ ప్రమాదకరమైన సన్నట్ల ప్రమాదానికి యీ జిల్లాలో సంభవించిలన్నారు. తమ పార్టీ నాయకులు శ్రీ దిరుగ్న ఎర్రయ్య ప్రభృతులు ఒత్తిడి చేయడం వల్ల యీ ఉత్సవానికి తాము అంగీకరించవలసి వచ్చినట్టు చెప్పారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 22 ఏళ్లు అయినప్పటికీ, పూర్తిగా శాంతి, సౌభాగ్యాలు చేకూరలేదన్నారు.

సన్నకారుల్ల కార్యకలాపాలు దేశానికి అత్యంత ప్రమాదకరమైన వంటూ, గ్రామస్థులు ఆత్మరక్షణకు పూనుకోవాలని సలహా ఇచ్చారు. సన్నకారుల్ల ఉద్యమాన్ని అణచివేయడానికి రాష్ట్ర పోలీసులేకాదుగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కోరారు. సన్నకారుల్ల ఆందోళనలు ప్రజా స్వామ్యవ్యవస్థకు ప్రమాదకరమని విజ్ఞప్తిచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన బహిరంగ సభగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సభలో శ్రీ లచ్చన్నతమ బల్లలో పట్టుకొన్న దురాగతాలనువివరిస్తూ, 46లూటలు జరిగాయనీ, 26 గురిని హత్య చేశారనీ, లక్షలాది అస్తి దోపిడీ చెప్పారు. దేశానికి అయన చేసిన సేవలను ప్రస్తుతించారు.

శ్రీ లచ్చన్న కృతజ్ఞత తెలిపారు.

శ్రీకాకుళంలో స్వాతంత్ర్యదినోత్సవం

(శ్రీకాకుళంలో బాక్స్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎన్. యుగంధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఐదు గిరిజన బ్లాకులుంచుంచి 120మంది గిరిజనులు, సూపరింటెండెంట్ శ్రీ రాయ్ కుమార్ కలెక్టరు స్వాగతం ఇచ్చారు.

హైస్కూలులో తెండు వేల మందికి అల్పాహారం చేశారు.

పాందూరులో అరవై వేల వారి గృహాలకు లైట్లను ఆర్. టి. ఒ. శ్రీ నాగేశ్వరరావు స్విచ్ చేశారు.

శ్రీకాకుళంలోని ఆదివారపు పేటలో సంవై హరిజన గృహాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను కలెక్టర్ ప్రారంభించారు.

పాందూరులో సరస్వతీ నిలయంలో గ్రంథాలయాన్ని డి. పి. ఒ. శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు.

సింగపురంలో శ్రీకాకుళం లోటరీక్లబ్ ఏర్పాటు చేసిన ఆసుపత్రిని ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ ప్రారంభించారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

ఐదు గిరిజన బ్లాకులకు చెందిన 120 మంది గిరిజనులను అరుసమిల్లిపి, శ్రీకాకుళంలోని ఆలయాలకు తీసుకు వెళ్ళి దేవుని దర్శనం చేయించారు. కలిగిపట్టుం దేవుకు పీకిన దీసుకువెళ్లి సముద్రాన్ని చూపారు.

—o:o—

సల్లోండ జిల్లాలో సూర్కాళ్ళు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17 : నల్లోండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో సూర్కాళ్లు ఈ వరకే ప్రారంభమైనాయి. మిగతా ప్రాంతాలలో సూర్కాళ్లు కొద్ది రోజులలో ప్రారంభం కానుట అవకాశమున్నది.

నల్లోండ జిల్లాలోని ప్రభుత్వ సూర్కాళ్లు పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌ల సూర్కాళ్ల ఉపాధ్యాయులను ఆగస్టు 16 నుంచి సూర్కాళ్లకు రావాలని ఆదేశించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

నోటిఫికేషన్ నెం. 1054/Acad. 1/69 తేది: 12-8-69

ఈ యూనివర్శిటీ నోటిఫికేషన్ నెం. 1054/Acad/1/69 తేది 19-7-1969 ని పత్రికముగా పాటించుచూ, ఇంటిగ్రేటెడ్ బి.ఎస్.సి. (అగ్రి) మరియు బి. ఎస్. సి, డిగ్రీ కోర్సులు మొదటి యేడాదియందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులను ఆహ్వానించుచున్నాము. దరఖాస్తులు అందవలసిన ఆఖరు గడువు తేది 25-8-69 వరకు పొడిగించబడినదని మరి ప్రకటించుచున్నాము.

క్యాంప్ ఆఫీసు : "కిలోకుమ" హైదరాబాదు-4.

ఎ. వెంకటరత్నం, రిజిస్ట్రార్.

ఇంటర్మీడియేట్ కోర్సునకు

మూడు విశ్వవిద్యాలయాలు మరియు ప్రభుత్వము వారిచే నిర్ణయింపబడిన, తెలుగు భాషలో వ్రాయబడిన

స్టాండర్డ్ పాఠ్య పుస్తకములు

తెలుగు అకాడమి

(స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలుగు)

3-5-895. యూనివర్శిటీ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాదు. (ఆ.ప్ర.)

తెలుగు అకాడమి, ది స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలుగు వారు తెలుగులో స్టాండర్డు పాఠ్య పుస్తకములను తయారుచేసి, అచ్చు వేయించి, పంపకము పని మొదలు పెట్టియున్నారు. ఇందుకు ప్రధాన కార్యదర్శి, ఈ అకాడమి వారు, ఈ రాష్ట్రమువందలకు యూనివర్శిటీ ప్రొఫెసర్లు, కాలేజి లెక్చరర్లు, ప్రఖ్యాత విద్యావేత్తలు, ప్రజాదరణగల గ్రంథకర్తలు, వారి ఆదర సహకారములతో, కొత్త ఇంటర్మీడియేట్ కోర్సునకు, తగిన పాఠ్య పుస్తకములు, అధునిక సాంప్రదాయ సామాన్య తెలుగు భాషలో వ్రాయించి, ప్రచురించియున్నారు. ఈ పుస్తకములు రాష్ట్రములోని కాలేజీ లన్నింటిలో ఉపయోగించుటకు ప్రభుత్వమువారి చేతను, మూడు యూనివర్శిటీలచేతను నిర్ణయింపబడినది. ఇవన్నియు, ఆంధ్రప్రదేశ్ నందలి తమ కాలేజీల ద్వారా విద్యార్థులకు విక్రయమునకై సిద్ధముగా నున్నవి.

తెలుగు పాఠ్య పుస్తకముల పట్టీ

(రెండు విండ్లు ఇంటర్మీడియేట్ కోర్సు యొక్క మొదటి ఏడాది పుస్తకములు)

1. గణితశాస్త్రము (బీజగణితము) (Optional Mathematics) (Algebra)
2. గణితశాస్త్రము (త్రికోణమితి, సాంఖ్యక శాస్త్రము) (Optional Mathematics) (Trignometry and Statistics)
3. సామాన్య గణిత శాస్త్రము (బీజగణిత, సాంఖ్యక శాస్త్రము) (General Mathematics) (Algebra and Statistics)
4. భౌతికశాస్త్రము (Physics) (రెండు సంపుటాలు) (Two Vols)
5. భౌతికశాస్త్ర ప్రయోగపటిక (Physics Laboratory Manual)
6. రసాయనశాస్త్రము (Chemistry)
7. రసాయనశాస్త్ర ప్రయోగపటిక (Chemistry Laboratory Manual)
8. వృక్షశాస్త్రము (Botany) (రెండు సంపుటాలు) (Two Vols)
9. జంతుశాస్త్రము (Zoology)
10. జంతుశాస్త్ర ప్రయోగపటిక (Zoology Laboratory Manual)
11. సామాన్య జీవశాస్త్రము (General Biology)
12. వాణిజ్య శాస్త్రము (ప్రాథమిక సూత్రాలు) (Elements of Commerce)
13. వాణిజ్య గణకశాస్త్రము (రెండు సంపుటాలు) (Two Vols) (Book-keeping and Accountancy)
14. అర్థశాస్త్రము (ప్రాథమిక సూత్రాలు) (Elements of Economics)
15. భారతదేశము — అర్థికాభివృద్ధి (Economic Development of India)
16. భారతదేశ చరిత్ర (India History)
17. ప్రపంచ చరిత్ర (World History)
18. జపాన్‌దేశ చరిత్ర (History of japan)
19. పురాతత్వ శాస్త్రము (ప్రాథమిక సూత్రాలు) (Elements of Archaeology)
20. పౌరశాస్త్రము (Civics)
21. తర్కశాస్త్రము (Logic)
22. భూగోళశాస్త్రము (Geography)
23. గృహ విజ్ఞానశాస్త్రము (అయిదు సంపుటాలు) (Home Science) (Five Vols)

కావలసిన యితర వివరములకు, స్పెషల్ ఆఫీసర్, తెలుగు అకాడమి వారికి వ్రాయగోరడమైనది.

డా॥ పి. ఎస్. ఆర్. అప్పారావు, స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పోర్టు డిపార్టుమెంటు)

చిట్ నెంబరు 50 టోటీసు

నీలం జేసిన కొండయ్య, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోర్టు ఆఫీసరు, కాకినాడ వారినే తి. 30—8—1969 తేది సాయంత్రం 3 గం. వరకు మచిలీపట్నం దేవులో "జెట్టి నిర్మాణమునకు దాని ప్రాంతమునందు బోరింగులు తీసి డిస్పర్సు కాకుండా మట్టి నాణ్యపు తీయుట" అను పని నిమిత్తము తీసికొనబడును. కొందరు డాక్యుమెంట్లు దరఖాస్తు ఫైరు. 11—33పై. (పదకొండు రూపాయల ముప్పది మూడు పైసలు) చెల్లించి 4—8—69నుండి 29—8—69 వరకు ఆఫీసు పని చేయు కాలములో స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడనుండి పొందవచ్చును.

కాంట్రాక్టు విలువ— లక్షరూ. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్టు— రూ. 525

సెక్యూరిటీ డిపాజిట్టు— రూ. 525

కె. పెన్ యం. సత్యానందం

స్టేట్ పోర్టు ఆఫీసరు.

రష్యా సరిహద్దులో కీలకమైన పర్వత ప్రాంతాలు

స్వాధీనానికి చైనా విఫల యత్నం : సరిహద్దు పోరాటంపై రష్యా ప్రకటన

మాస్కో, ఆగస్టు 17: మధ్యాసియాలో రష్యా, చైనా సరిహద్దులో గత బుధవారంనాడు జరిగిన పెద్ద సంఘర్షణలో కొండలోయలున్న కీలకమైన ప్రాంతాన్ని వశపరుచుకొనడానికి చైనా ప్రయత్నించినట్లు రష్యా ఆరోపించింది,

రష్యా చైనాల మధ్య ఇటీవల సరిహద్దులో తీవ్ర పోరాటం జరగడం ఇదే ప్రథమం. రష్యా సరిహద్దులోని కీలక ప్రాంతాలను అక్రమించుకోవాలని చైనా పథకం వేసినట్లు సోవియట్ రక్షణమంత్రిత్వ శాఖ పత్రిక రెడ్ స్టార్ తన వ్యాసంలో ఆరోపించింది.

స్టానిస్లావ్ అనే పేరుగల కొండ కోసం రెండు సైనిక దళాలమధ్య జరిగిన పోరాటంలో సోవియట్ సరిహద్దు దళాల పెలు మంది చైనా సైనికులను కాల్చి చంపినట్టు, ఇద్దరు సోవియట్ సైనికులు ఈ పోరాటంలో మరణించారని రెడ్ స్టార్ తెలిపింది.

చైనా దళాలు రష్యా సరిహద్దు దాటి రిపబ్లిక్ కజక్‌స్థాన్ రాత్రి వేళ ప్రవేశించి స్టానిస్లావ్ అనే కీలకమైన పర్వతాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించాయని ప్రావ్దా పత్రిక పేర్కొన్నది.

ఈ పర్వతాన్ని ఆక్రమించుకుని అధిరోహిస్తే క్రింది భాగంలో వున్న సోవియట్ సరిహద్దు దళాలపై కాల్పులు జరుపడం సులభమని భావించిందని ఈ పత్రిక తెలిపింది.

చైనా హెచ్చరిక

హాంకాంగ్, ఆగస్టు 17: ఇటీవల సింకియాంగ్ సరిహద్దులో జరిగిన తీవ్ర పోరాటం గురించి చైనీస్ పత్రికలలో వార్తలు రాగానే చైనా అంతటా ప్రజలు రష్యా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

[illegible] దురాక్రమణ దాడులు [illegible] రిజాయాలు అప్పుడు పెకింగ్ రేడియో ఒక ప్రకటనలో పేర్కొంటోంది.

సోవియట్ సరిహద్దులో చైనీస్ దళాలు ఇటీవల జరిపిన సంఘర్షణలను రెచ్చగొట్టడానికి వచ్చిన చైనా ప్రజల ఎర్ర గార్డులను సోవియట్‌వారు, అణచివేసి, అందులో పెలు మంది చంపేశారని పేర్కొంటోంది. రష్యా సరిహ

నొప్పి వచ్చినప్పుడు

సాలిడాన్ తలనొప్పిని అలా తీసివేస్తుంది. పంటినొప్పి, వెళ్లునొప్పులు, ఫ్లూ, కీళ్లనొప్పులకుకూడా శమనం చేకూరుస్తుంది.

పక్షపాతరహితమైన

సాలిడాన్

శీఘ్రంగా, సురక్షితంగా బాధలను నివారిస్తుంది

తయారీదారులు: ఎస్. కె. ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీ

మీ ఇగుళ్లను కోసివేయకుండా మీ పళ్లను ఎంతో బాగుగా శుభ్రపరుస్తుంది

ఆర్యన్

ఆదరణీయమైన

టూత్ బ్రష్

కొనుక్కుందుకు అనువుగా ఉంటుంది.

పాడ్డు శాస్త్రజ్ఞుడైన వైద్యుడు పరిగా తయారుచేసిన ఆంకర్ గ్రిప్‌తో దిద్దుబాగా అమర్చబడి యున్న ఆర్యన్ టూత్-బ్రష్ మీ పళ్లను బాగుగా శుభ్రపరుస్తుంది.

మీ ఇగుళ్లకు గాయములు సరళమైనవే అయినప్పటికీ, ఇతర టూత్-బ్రష్‌లు అన్నీ ఇగుళ్లను కోసివేస్తాయి.

పంచకొండలు పెద్దగా స్టాంకర్, టిల్స్ మూవర్, బ్రాసియర్ & జేబీ నిండ సైజు టూత్-బ్రష్‌లు పేరుతో ఫ్రీ కరపత్రం లభిస్తున్నాయి



ఆర్యన్‌ను ఎంచుకోండి-ఎన్నిసిగన్న టూత్ బ్రష్ యిదే!

విజయవాడలో ఆగస్టు 15 న ఆంధ్ర, మద్రాసు క్రికెట్ జట్ల మధ్య ప్రారంభమైన [illegible] ట్రోఫీ [illegible] జరుపబడిన మొదటి [illegible] (నిలబడినవి) మద్రాసు (కూర్చున్నవి) జట్టులను పురస్కరించుకుని భూర్యక్షులు డా. పూర్ణచంద్రరావుకు పరిచయం చేస్తున్న దృశ్యం

1968-69లో కొత్తప్రాథమిక ఆరోగ్యకేంద్రాలఏర్పాటులేదు

శాసనసభలో వెలడి: ఈసంవత్సరంలో 000 ట్రాక్టర్లదిగుమతికి ప్రభుత్వ సంస్థ ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: 1968—69 సంవత్సరంలో రాష్ట్రంలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన విరమించినట్లు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో నేడు పంచాయితీరాజ్య శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి తెలియజేశారు. శ్రీసత్యనారాయణ రాజు మేనల ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ సంగతి చెప్పారు.

శ్రీ పాలవెల్లి అడిగిన ఒక ప్రశ్నకు విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానం చెబుతూ హైదరాబాద్‌లోని ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలోని అనుకూలతలను గురించి వివరించారు. తెక్కలి పుస్తకంలో తప్పులు, విద్యార్థులనుండి రుసుం వసూలుచేసి బ్యాంకులో చెల్లించకపోవటం అక్రమ రుసుములు వసూలు చేయటం, చెల్లింపులకు అవసరమైన వోచర్లు లేకపోవటం, కొంతకాలానికి తెక్కలు పుస్తకం రాయకపోవటం, విద్యార్థులకు ఇవ్వవలసిన ఉపకారవేతనంలో అక్రమంగా కోతలు పెట్టడంవంటి అక్రమాలుకనుగొనబడినట్లు కళాశాల ప్రధానోపాధ్యాయుడిని వప్పించడు చేసినట్లు మంత్రి తెలిపారు.

నాగార్జునసాగర్ ఎడమకాలువ క్రింద 50 వేల ఎకరాలకు లిఫ్టు ఇరిగేషన్ పథకం కలగజేయవలసిందిగా 1968 మే 31 న నేడేన ఉత్తర్వులు జారీ అయినట్లు శ్రీ సత్య నారాయణరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ సిద్ధారెడ్డి తెలియజేశారు. ఈ సౌకర్యం ప్రకారం నీరు కావాలని కోరేవారు వంపులు పెట్టుకుంటామని హామీయిస్తే లిఫ్టు ఇరిగేషన్ పథకాలను ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని మంత్రి చెప్పారు.

శ్రీ మాధవరావు అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ జవాబు చెబుతూ హైదరాబాద్‌లో ఆయుర్వేద పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని వెల కట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

దిగువ సీలేరు ప్రాజెక్టుకు పక్కాదా ఎస్కలేటర్‌కై సంస్థ రెండుపార్లు ఎలా ఖరీదుసు రాబట్టుకున్నదో అనే అంశంపై ప్రస్తుతం విచారణ జరుగుతున్నదని విద్యుత్ శాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు శ్రీ రామనాథం, శ్రీ మహానంద ప్రశ్నకుజవాబుగా తెలిపారు.

ఆ ఎస్కలేటర్‌కు శ్రీపైలం ప్రాజెక్టు అధికారులు అద్దాన్ని మొత్తాన్ని చెల్లించారనీ, అయితే ఆ సంస్థ దిగువ సీలేరు అధికారుల నుండి గూడ ఖరీదును రాబట్టు కొన్నదని మంత్రి వివరించారు. దీనిపై కేంద్ర వేర పరిశోధక శాఖవారు దర్యాప్తు జరుపుతున్నారు. దిగువ సీలేరు ప్రాజెక్టు అధికారులు ఆ యంత్రానికి 6,07471 రూపాయల చెక్కును యిచ్చినట్లు మంత్రిచెప్పారు.

శ్రీ పి. ఎ. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు మార్కెటింగు శాఖ మంత్రి శ్రీ రామచంద్రరావు కళ్యాణి జవాబు చెబుతూ 5000 ట్రాక్టర్ల దిగుమతికి రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వంపిణీకి కేంద్రం 1570 ట్రాక్టర్లు మాత్రమే కేటాయించినట్లు మంత్రి తెలిపారు. దిగుమతి అయ్యే ట్రాక్టర్లను వాయిదాల పద్ధతిపైనాగని, ఒకేసారి మొత్తం చెల్లింపుపైనాగని వ్యవసాయదారులకు విక్రయిస్తారు. రుమేనియా ట్రాక్టరు ధర 19 వేలు, జెటర్ ట్రాక్టరు ఖరీదు 14 వేలరూపాయలు వుంటుందని మంత్రి తెలిపారు.

నాగార్జున సాగర్ ప్రణాళికలో నెల్లూరులోని సోమశిల ప్రాజెక్టును చేర్చడలచినట్లు మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ నారుపరెడ్డి శ్రీయుతులు వేమయ్య, జపోనందన మేనల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మెదక్, కరీంనగర్ జిల్లాల్లో మాలిబ్‌డెనైట్ ఖనిజం

శ్రీ నిరంజనరావు అడిగిన ఒక ప్రశ్నకు వాణిజ్య శాఖా మంత్రి శ్రీ ప్రసాదరావు సమాధానం చెబుతూ అపురూపమైన, అరుదైన "మాలిబ్‌డెనైట్" అనే ఖనిజం మెదక్ కరీంనగర్ జిల్లాల్లో కనిపించినట్లు, ఈ ఖనిజం ఎంత మేరకు లభిస్తుందో ఇంకా అంచనా కట్టలేదని మంత్రి అన్నారు.

నాగార్జున ప్రణాళికలో 14 కోట్ల రూపాయల ఖర్చుతో విశాఖ రేవును అభివృద్ధి చేయాలని ప్రణాళికా సంఘం నియమించిన ప్రాంతీయ రవాణా సర్వే సంఘం సిఫారసు చేసినట్లు శ్రీ పి. వి. కె. రావు మేనల్ప్రశ్నకు సమాధానంగా రేవులు మత్స్య శాఖా మంత్రి

(మిగతా 4వ కాలంలో)

దేశోద్ధారకుని పేరిట జర్నలిసుల భవనం

ప్రభుత్వ సహాయం: ఉపముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఈ వేళ రాత్రి ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘ సత్కార సభలో ప్రసంగిస్తూ, ప్రఖ్యాత పత్రికా సంపాదకులు, రచయిత శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి పేరిట, భవన నిర్మాణం చేయ పూనుకొనడం సంతోషమనీ, ఇందుకు ప్రభుత్వం స్థలం ఇవ్వడమే కాక, భవన నిర్మాణానికి సహాయం చేయగలదని హామీ ఇచ్చారు.

శ్రీ బి. నాగేశ్వరరావు స్వాగతమిస్తూ, భవన నిర్మాణానికి రు. 50 వేలు పోగుచేశామనీ, రెండు స్థల లక్షలు భవన నిర్మాణానికి అవుతుందనీ తెలియజేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రామనంతరావు అధ్యక్షత వహించారు.

ఉపముఖ్యమంత్రి సత్కారానికి సమాధానమిస్తూ పెద్దమనుష్యుల ఒప్పందం ప్రకారం రక్షణలు తెలంగాణాకు బదిళ్లు మాత్రమే ఉండవలసివచ్చినా, వాటిని పూడిగించడం జరిగిందనీ, హైదరాబాదునుంచి వెళ్లి, మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాలలో ఉన్నవారికి వేసిన ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ ఈ శాంతి దళాలు చేస్తున్న పనిని వాటి లాభనష్టాలను గురించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తూనే ఉన్నదని శ్రీ జె. వి. నరసింగరావు అన్నారు. ఈ కారణాలవలనే వారిని ఇక్కడ ఉండనివ్వాలా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తూ ఉన్నదని అవసరాన్ని బట్టి కొంతమందిని మాత్రమే ప్రభుత్వం ఉంచడం జరిగిందని ఆయన వివరించారు. అమెరికా శాంతి దళాలతోబాటు బ్రిటన్ నుంచి 10 మంది జర్మనీనుంచి ఆరుగురు డెన్మార్క్‌నుంచి ఆరుగురు స్వచ్ఛంద సేవకులు ఇక్కడకు వచ్చి పనిచేస్తున్నట్టుగా శ్రీ నరసింగరావు పేర్కొన్నారు.

వీరు మతాల మార్పిడి పద్ధతికి దిగుతున్నట్లుగా తెలుస్తున్నదని శ్రీ అన్నదాత మాధవరావు (ఇ.సం) ఆరోపించారు. దానినిగురించి ప్రభుత్వానికి తెలియదని శ్రీ నరసింగరావు అన్నారు. పి.ఎల్.480 నిధులనుంచి వారికి డబ్బు సహాయం అందుతున్నమాట నిజమేనా అని శ్రీ గోవిందరావు అడుగగా అందుకు కూడా ఉప ముఖ్యమంత్రి ప్రతికూలంగా సమాధానం ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి కూడా స్వచ్ఛంద సేవకులను ఇతర దేశాలకు పంపుతారా అని శ్రీ కటూరు మునుస్వామి (స్వ) అడుగగా ఆ దేశాలనుంచి అటువంటి ప్రతిపాదనలు వచ్చినప్పుడు పరిశీలించగలమని శ్రీ నరసింగరావు జవాబిచ్చారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ నాగార్జునసాగర్ కుడి కాల్వనుంచి పారిక, కనిగిరి, కందుకూరు తాలూకాలకు నీరు సప్లయి చేయటం అనే విషయం పరిశీలనలో వున్నది అన్నారు. అయితే దర్శి తాలూకాకు నీరు కుడికాలవనుంచి సప్లయి అవుతుంది అన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ప్రఖ్యాత విద్యావేత్త, ఆచార్యుడు అంబిని డాక్టర్ సునీతికుమార్ చటర్జీని సాహిత్య అకాడెమీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.

అమెరికా శాంతి దళం పంపివేయాలి

శాసనసభలో పెక్కుమంది అభిప్రాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా శాంతి దళ కార్యకలాపాలను గురించి నిన్న రాష్ట్ర శాసన సభలో పెక్కుమంది సభ్యులు ఈ దళాలను వెంటనే రాష్ట్రంనుంచి పంపివేయాలని కోరారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సమస్య ప్రధానంగా చర్చకు వచ్చింది.

సభ్యుల ప్రశ్నలకు జవాబిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ఈ శాంతి దళాలు అభ్యంతరకరమైన పనులు చేస్తున్నట్లుగా ప్రభుత్వానికి సమాచారం ఏదీ రాలేదని అన్నారు.

ఈ శాంతి దళాలకు చెందిన వ్యక్తులు అమెరికా గూఢచారి సంస్థ (సి. ఐ. ఎ.) ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే గట్టి వివరణ జరిపించడం ఎందుకయినా మంచిదని కమ్యూనిస్టు సభ్యులు పట్టుబట్టారు.

సి. ఐ. ఎ. ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారా లేదా అనే విషయంపై ప్రభుత్వం పద్ధతి సమాచారంలేదని ఆ విధంగా పనిచేస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు ఏవీ రాలేదని, ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఏమైనప్పటికీ ఈ స్వచ్ఛంద దళాలను వీలయినంతవరకు తగ్గించి వేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యం గనుక అనేక మందిని లోగడ పంపివేయడం జరిగిందని ఆయన అన్నారు.

లోగడ 202 మంది ఉండేవారని, వారిలో ప్రస్తుతం 39 మంది మాత్రమే ఉన్నారని ఈ 39 మందిలో కూడా 15 మంది సెప్టెంబర్ లోపలకు వెళ్లిపోతారని, పోతే 24 గురు మాత్రమే మిగులుతారని ఆయన వివరించారు.

వారందరిని పూర్తిగా పంపివేస్తామని ముఖ్యమంత్రి గత సమావేశంలో హామీ యిచ్చినప్పుడు ఇంకా వారిని ఇప్పటివరకు ఉంచడంలో ఉద్దేశ్యం ఏమిటని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పూలనుబ్బయ్య, శ్రీ కె. గోవిందరావు ప్రభృతులు అడిగారు. వారి ప్రవర్తనను జాగ్రత్తగా కనిపెడుతూ ఉండటం అవసరమని శ్రీ పి. వి. కె. రావు (ఇం) అన్నారు.

అంతకు ముందు శ్రీ పి. వి. కె. రావు

(మిగతా 4వ కాలంలో)

ప్రత్యేకత ఉట్టిపడుతుంది...

రామ్‌సన్ మరియు వైడ్ స్ప్రెడ్

67% TERENE (టెరీన్) మరియు 33% కాటన్ నూటింగులలో

ది దావణగేరే కాటన్ మిల్స్‌చే

టెరీన్-కాటన్ నూటింగులు ధరిస్తే పురుషులు ఎంతో హుందాగా కనపడతారు. వివిధ నేతలలో లభించే యివి మీ తీవికి తగినట్లు ఉంటాయి. దావణగేరే కాటన్ మిల్స్‌చే నేయబడిన టెరీన్-కాటన్ నూటింగులు.

నేయబడినవి



ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్, దావణగేరే.

ASP-DCH-4 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada editor: S. Sambhu Prasad, Phone: Vijayawada 5687 & 5226.

పిల్లలూ మీకుతాతలునా ఒక రూపాయి తో అధిక సంపదవచ్చును?



చాలా సులభం! మీరు చేయవలసినది ఇంతే- ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్ టిక్కెట్ కొనండి దానితో మీరు పొందగలిగిన బహుమతి

రు 5,00,000

లివ రాఫిల్ డ్రా తేది 30-8-1969

బహుమతి వివరములు:

మొదటి బహుమతి		రు.	2 లక్షలు
2వ బహుమతులు	2	రు.	40,000-00 లు
3వ బహుమతులు	3	రు.	20,000-00 లు
4వ బహుమతులు	10	రు.	4,000-00 లు
5వ బహుమతులు	40	రు.	1,000-00 లు
6వ బహుమతులు	100	రు.	500-00 లు
7వ బహుమతులు	200	రు.	100-00 లు

ఒక టిక్కెట్టు ఒకే ఒక్క రూపాయి

100 టిక్కెట్లు రూ. 75/- మాత్రమే

మీ రూపాయి ఒక విలువైన పనికి సహాయపడుతుంది అది మీకు గొప్ప అదృష్టమునకు గూడా తోడ్పడగలదు.

ఏజంట్లు డబ్బు ముందుగా చెల్లించి ఈ క్రింది వారి నుంచి టిక్కెట్లు పొందవచ్చును. ఆనరరీ సెక్రటరీ,

ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఫండ్

బి 5-8-51 లక్ష్మీభవన్, పతే సుల్తాన్ నందు, నాంపల్లి, హైదరాబాదు-1 ఫోన్: 44091

ఆనరరీ సెక్రటరీ

ఖాదీర్, వి. హరిప్రసాద్